# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 23 మే 2023


## దారిదోపిడి కేసులో నలుగురు అరెస్ట్



మదనపల్లెక్రైం, మే 22 ప్రభాతవార్త :

దారిదోపిడి కేసులో నలుగురిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె డిఎస్పీ కేశప్ప, తాలుకా సిఐ సత్యనారాయణలు తెలిపారు. డిఎస్పీ, సిఐల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం వడ్డిపల్లికి చెందిన డి.రవీంద్ర (18), డి.భరత్‌కుమార్ (19), బసినికొండకు చెందిన శీనా (22), నవీన్ (20)లు ఈనెల 20వ తేది అర్థరాత్రి దేవతనగర్ నుంచి రంగారెడ్డికాలనీకి వెళ్లటానికి బాబునగర్‌కు చెందిన కుమార్‌బాబు ఆటోను అద్దెకు మాట్లాడుకున్నారు. రంగారెడ్డికాలనీకి వెళ్లిన తరువాత నలుగురు ఆటో దిగకుండా ఎలకపల్లికి వెళ్లాలని సూచించారు. ఎలకపల్లికి వెళ్లుతుండగా నిర్మానుష ప్రదేశంలో ఆటో అపి డ్రైవర్ కుమార్‌బాబుపై నలుగురు కర్రలు, రాడ్‌లతో దాడి చేసి ఆటోను తీసుకెళ్లిపోయారు. గాయపడిన కుమార్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తాలుకా పోలీసులు నిందితులను సోమవారం ఉదయం బోయకొండ క్రాస్ వద్ద వుండగా అదుపులోకి తీసుకున్నారు. ఆటోను కూడా సీజ్ చేసినట్లు డిఎస్పీ, సిఐలు తెలిపారు.

## స్వల్పంగా పెరిగిన టమోటా ధరలు

### అత్యధికంగా మార్కెట్‌కు వచ్చిన టమోటాలు



మదనపల్లె. మే 22 ప్రభాతవార్త :

పట్టణంలోని టమోటా మార్కెట్‌యార్డుకు సోమవారం అత్యధికంగా టమోటాలు వచ్చాయి. గత ఆరునెలలుగా లేని విధంగా 928మెట్రిక్ టన్నుల టమోటాలు మార్కెట్‌కు రావడం జరిగింది. ధరలు కూడా స్వల్పంగా పెరగడంతో రైతులు కాస్త ఊరట చెందుతున్నారు. 10కేజీల టమోటా బాక్స్ మొదటి రకం రూ.100నుంచి 132ల వరకు ధర పలికింది. రెండవ రకం రూ.86నుంచి 98ల వరకు ధర పలికింది. కేజి మొదటిరకం రూ.10లు ధర పకలడంతో రైతులు ఊరట చెందుతున్నారు. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టాలను చవిచూసిన రైతాంగానికి కాస్త ధరల పెరగడంతో సంతోషిస్తున్నారు. టమోటా వ్యాపారా లావాదేవీలకు రాష్ట్రంలోనే మదనపల్లె మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఇక్కడ నుంచి టమోటాలు తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా, మహరాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, తెలంగాణరాష్ట్రాలతో పాటు వివిధ నగరాలకు ఎగుమతి చేస్తారు. టమోటా వ్యాపారా లావాదేవీలతో మార్కెట్‌లో వేలాదిమంది కూలీలు జీవనోపాధి పొందుతున్నారు.

# ప్రతి అధికారి జిల్లా అభివృద్ధికి పాటు పడాలి

### -రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేయాలి -వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశం

### -జెడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మంత్రి ఆధిమూలపు సురేష్






కడప, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:

రాజకీయాలకు అతీతంగా నాయకులు, అధికారులు జిల్లా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేసి ప్రజలకు మెరుగైన పాలన అంధించాల్సిన అవసరం ఎంతైన ఉందని జిల్లా జెడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్‌లు అభిప్రాయపడ్డారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ ఛైర్మెన్ అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర వ్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజుతో పాటు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రామగోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సి. రామచంద్రయ్య, ఎమ్మెల్యేలు పి. రవీంద్రారెడ్డి, డాక్టర్ సుధ, మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ గణేష్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చెర్మెన్ పులి సునీల్‌కుమార్, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల అభివృద్ధి కారో ్పరేషన్ ఛైర్మె న్ ఎ. ఫక్రుబీ, డెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,ఎంపిపిలు, వివిధ అధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ చెర్మెన్ ఆకేపాటి అమర్ నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆన్ జిల్లాను రాష్ట్రంలోనే ఆద ర్శంగా తీరి ్చ దిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆధిమూలపు సురేష్ మాట్లాడుతూ ఇప్పవరకు చేప ట్టిన అన్ని అభివృద్ధి పనులకు సంబందించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతుందని, ఇంకానూ పెండింగ్ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయ రామరాజు సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడు తూ రాష్ట్రంలో కడప జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని అన్ని రంగాల్లో మన జిల్లాను మెరుగ్గా అభివృద్ధి చేసే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక గడ్డు పరిస్థితుల్లోనూ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి అందించారన్నారు. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబందిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వై ఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసి లు లేవనెత్తిన పలు అంశాలకు కలెక్టర్ విపులంగా వివరించారు. పెండింగ్ లో ప్రయారిటీ బిల్డింగుల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని.. ఆ దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్ళాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు. **వ్యవసాయ శాఖ జిల్లా విభాగం..** జిల్లాలో కురిసిన వర్షాలు సాధారణ వర్షపాతానికి 242.73 మి.మి. కాగా 233.5 మి.మి. వర్షపాతం నమోదయ్యిందన్నారు. పంటల విస్తీర్ణ వివరాలకు వస్తే.. జిల్లాలోని 36 మండలాల్లో 2022-23 వార్షిక సంవత్సరాలకు గాను సాధారణ విస్తీర్ణం 1,50,812 హెక్టార్లు కాగా 1,20,493 హెక్టార్లలో వివిధ పంటలు వేసి 81.27% సాగుబడిని పెంచడం జరిగిందన్నారు. **ఉద్యాన శాఖ.** ఉద్యాన పంటల సాగులో వై.యస్.ఆర్. కడప జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు వుంది. జిల్లాలో దీని, అరటి మామిడి, నిమ్మ, బొప్పాయి, పసువు, కేపి ఉల్లి, టమోట, ఖర్బూజ, కూరగాయలు తమలపాకులతో పాటు మొత్తం 25 రకాల ఉద్యాన పంటలు వాణిజ్య పరంగా 63,887 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తూ ప్రతి ఏటా 16,92 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేయడం జరుగుతున్నది. 2023 సంవత్సరములో ఉద్యాన సమగ్రాభివృద్ధి పథకం మరియు రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం రూ.1420 లక్షల ఆర్థిక ప్రణాళికతో ఉద్యాన రైతులకు చేయూతనివ్వడం కొరకు వివిధ పథకములు అమలు చేయడం జరిగింది. **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ..** జిల్లాలో మొత్తం 74 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 889 ఉప ఆరోగ్య కేంద్రాలు, 24 గంటలు పని చేసే 34 ఆరోగ్యకేంద్రాలు, 8 సీమాంక్ ఆసుపత్రులు, ఒక పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం, 9 సిహెచ్ సీలు, ఒక జిల్లా వైద్య కేంద్రం, 3 ప్రాంతీయ వైద్యశాలలు, రెండు వైద్య కళాశాల, ఒక జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాల, 36 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 2032 మంది ఆశా కార్యకర్తల, 3621 అంగన్వాడీ కేంద్రాల ద్వారా.. చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు వైద్య ఆరోగ్య సేవలతో పాటు పౌష్టికాహారం అందుతున్నాయన్నారు.

**విద్యా శాఖ..** జిల్లాలో మొత్తం 2866 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 318077 మంది విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు. "జగనన్న గోరుముద్ద" పథకం ద్వారా 2022-23 విద్యా సంవత్సరానికి రోజు) వారి మెనూ వారిగా 2051 పాఠశాలల్లో 1,48,517 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరిగిందన్నారు.

"జగనన్న అమ్మబడి" పథకం ద్వారా 2021-22 సంవత్సరానికి అర్హత కలిగిన 187742 మంది తల్లుల ఖాతాల్లో రూ244.06 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.

**సమగ్ర శిక్ష శాఖ..** సమగ్ర శిక్ష శాఖ ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక ద్వారా 1 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరికీ మనబడి నాడు-నేడు ఫేజ్ 1 కింద అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. నాడు నేడు పథకంలో ఫేజ్ 2 కింద 1007 పాఠశాలల్లో, కళాశాలలో మౌలిక వసతులను కల్పిస్తున్నామన్నారు.డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ.. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన టాబ్‌లను ఇవ్వడం జరిగిందన్నారు.

**మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ..** సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా.. జిల్లాలో 11 ఐసీడీఎస్ ప్రాజెక్టుల ద్వారా.. గ్రామస్థాయిలో 2212 ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు, 177 మినీ అంగన్వాడీ కేంద్రాలు.. మొత్తం 2389 కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు.. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ ద్వారా మాత, శిశు మరణాలను తగ్గించడం లక్ష్యంతో బాలింతలకు పిల్లలకు సంపూర్ణ భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. **హౌసింగ్ శాఖ విభాగం..** జిల్లాలో గ్రామీణ పట్టణ, అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద 8 నియోజకవర్గాల్లోని 44 అర్బన్, మండల స్థాయి (అన్నమయ్య అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) ద్వారా 408 లే అవుట్లతో కలిపి మొత్తం 452 లే అవుట్లలో 1,02,998 కి పైగా ఇళ్లను ప్రభుత్వమే పేదలకు మంజూరు చేసి నిర్మించి ఇవ్వడం జరుగుతోంది. ఇప్పటివరకు 16,344 గృహాలు పూర్తి కాగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

**డ్వామా ప్రాజెక్టు ద్వారా..** జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. 2022-23 సంవత్సరానికి గాను.. జాబ్ కార్డులు కలిగిన 2,43,961 కుటుంబాలకు.. గాను 9,717 కుటుంబాలకు 100 రోజులు పనికల్పించడం జరిగింది. **రోడ్లు భవనాల శాఖ..** ఆర్అండ్‌బి శాఖ పరిధిలో జిల్లాలోని ప్రధాన రహదారులు, మరమ్మత్తులు, గ్రామీణ రోడ్లు, ఇతర పనులను అభివృద్ధి చేసేందుకు రూ.206.20 కోట్ల వ్యయంతో 81 పనులు మంజూరు కాగా.. అందులో 65 పనులను పూర్తి చేయగా..10 పురోగతిలో, 6 టెండరు దశలో ఉన్నాయి.

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం..** జిల్లాలో పీఆర్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో.. పిఎంజిఎస్ వై రోడ్లు, బ్రిడ్జిలు, ఈ ఎపి పనులు, పీఆర్ రోడ్లు, బిల్డింగులు, గ్రామసచివలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, బి.ఎం.సి.యూ., డిజిటల్ లైబ్రరీలు, పాడా పరిధిలో అభివృద్ధి పనులు, బిటి పాట్ హెల్స్ (వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ) మొదలైన మొత్తం 4657 పనులను రూ.1466.26 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. అందులో 2038 పనులు పూర్తికాగా 1277 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఇంకా 1342 పనులు ప్రారంభం కావాల్సివుందన్నారు.

**డిఆర్డీఏ ప్రాజెక్టు పరిధిలో...** జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా.. 275834 మంది మహిళలు కలిసి.. 27 509 స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి గ్రామీణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ.. మహిళా సాధికారతను సాధిస్తున్నారు. వైయస్ఆర్ పింఛన్ కానుక కింద మార్చి 2023 నాటికి జిల్లాలో 2,54,087 మంది పింఛన్ దారులకు రూ.70.12 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. వైయస్ఆర్ ఆసరా ద్వారా 21058 స్వయం సంఘాలకు విడతల వారిగా రూ.864.86 కోట్ల నగదును జమ చేయడం జరిగిందన్నారు.

**సాంఘిక సంక్షేమశాఖ...** సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో జిల్లాలో పాఠశాల విద్యకు 53 వసతి గృహాలు, 15 కళాశాల విద్యార్థులకు వసతి గృహాలు నిర్వహణలో ఉన్నాయన్నారు. 2022-23 సంగాను మొత్తం 4592 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారన్నారు. **బీసీ సంక్షేమ శాఖ...** జిల్లాలోని మొత్తం 56 బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 42 పాఠశాల విద్యార్థులకు, 14 కళాశాల విద్యార్థులకు వసతి గృహాలు ఉన్నాయి. అందులో 2022-23 సంవత్సరానికి సంబంధించి 2,682 మంది విద్యార్థులు వసతిని పొందుతున్నారు. **పౌర సరఫరాల శాఖ...** జిల్లాలో 5,39,918 రైస్ కార్డులకు గాను 16,33,527 మంది సభ్యులు లబ్ది పొందుతున్నారు. అలాగే అం త్యోదయా అన్న యోజన ద్వారా 36,940 కార్డులకు గాను 1,02, 240 మందితో కలిపి.. జిల్లాలో మొత్తం 5,76,858 కార్డులకు గా ను 17,35,767 మంది సభ్యులు చౌక బియ్యం లబ్ది పొందుతున్నా రు. ఇందులో ఈ-పాస్ ద్వారా 1239 కార్డులకు, ఆన్ లైన్ ద్వారా 1233 మంది రేషన్ సరుకులు అందుకుంటుండగా.. 366 ఎం. డి.యూల ద్వారా చౌక బియ్యం, సరుకుల పంపిణీ జరుగుతోంది. పలువురు ఎంపిటిసిలు, జెడ్పిటీసీ సభ్యులు లేవనెత్తిన అనేక అంశాల పైన సుదీర్ఘంగా సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్న కురిసిన అకాల వర్షానికి పులివెందులలో 2 వేల ఎకరాల్లో అరటి, విద్యుత్ అంతరయంతో పాటు అన్నమయ్య జిల్లాలో కూడా అపార ఉద్యాన పంటల నష్టం జరిగిందని.. రైతులకు పంటల బీమా వర్తిస్తుందా లేదా అన్న సందిగ్దలో రైతాంగం నిరాశతో ఉందని తెలిపారు.

# రూ.2 వేల నోట్ల రద్దుతో...

### రాజకీయ నాయకులకు బడా వ్యాపారులకు షాక్



రాయచోటి, మే 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం 2000 నోట్ల రద్దు ప్రకటనతో రాజకీయ నాయకులకు బడా వ్యాపారులకు, బ్లాక్ మనీ కలిగిన వారు ఊహించని షాక్ గురయ్యారు. అన్నమయ్య జిల్లాలోని ధనికులకు ముఖ్యంగా రాజకీయ నేతలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, బ్లాక్ మనీ కలిగిన వారికి పెద్ద ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది. ముఖ్యంగా ఎన్నికలు దగ్గర పడుతున్న సమయం నేతలు, బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అక్రమంగా కూడబెట్టుకున్న 2000 రూపాయల నోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం నేతల గొంతులో వెలక్కాయ పడినట్లు అయింది. రాజకీయ నాయకులు ఎన్నికల్లో పంపకాల కోసం ఇప్పటికే పెద్దనోట్లను కొందరు కూడా పెట్టుకుంటున్న సమయంలో కేంద్రం తీసుకునే ఈ నిర్ణయం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. దీంతో నేతల గుండెల్లో దడం మొదలైంది. కానీ పేద, మధ్యతరగతి కుటుంబాలు 2000 నోటును చూడడం చాలా అరుదుగా ఉంది ఏటీఎంలో కూడా బ్యాంకులు పెట్టడం లేదు అటువంటి సమయంలో ఈ నోటు రద్దు పై పెద్దగా స్పందించడం లేదు 2018 నుంచే 2000 నోట్లు పెద్దగా చలామణిలో లేవు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో కూడా ఈ నోట్లు ఇబ్బడి ముబ్బడిగా ప్రత్యక్షమయ్యాయి. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ 2000 నోట్ల పంపిణీ జరిగింది. రానున్న ఎన్నికల్లోను ఈ నోట్లు కీలకపాత్ర పోషిస్తాయని అనుకుంటున్న సమయంలో ఇవి రద్దు కావడం గమనార్హం. ఎన్నికల కోసం పెద్ద ఎత్తున నిల్వ చేసుకున్న నేతలు కొంతమంది. ఆందోళన పడుతున్నట్టు తెలుస్తుంది. గతంలో 1000, 500 రూపాయలు రద్దు సమయంలోనూ సర్వత్ర ఆందోళనకు గురయ్యారు. ఆకస్మిక నోట్ల రద్దుతో విలవిలలాడిపోయారు. నోట్ల మార్పిడికి బ్యాంకుల వద్ద క్యూలు కట్టి ఇబ్బందులు పడ్డారు అయితే ప్రస్తుతం అలాంటి సమస్య ఉత్పనం కాదు 2000 నోట్లను పరిమితంగానే రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసింది ఆ పరిమిత నగదు రాజకీయ బడా రియల్ వ్యాపారుల సొంతమయ్యాయి ప్రస్తుతం డిజిటలైజేషన్ జోరు అందుకుంది టీ కొట్టు నుంచి కిరాణా వరకు ఫోన్ పే, గూగుల్ పే, పేటియం, వంటి వాటికి జనం క్రమేపి అలవాటు పడ్డారు నోట్ల వినియోగం బహిరంగంగా చాలా తగు ముఖం పట్టింది. 2000 నోట్ల చలామణిపై రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పై పడుతున్నది. ఆ రంగానికి చెందిన పలువురు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు మార్కెట్ రేటు ప్రైవేట్ రేట్లు రూపాయల్లో ఈ బిజినెస్ జరుగుతున్నందున బ్లాక్ రూపంలో జరిగే చెల్లింపులుపై ఎఫెక్ట్ పడనున్నది దాదాపు 80 శాతం చెల్లింపులు నల్లధనం రూపంలోనే జరుగుతున్నందున 2000 రూపాయల నోట్లను వదిలించుకోవాలని ఉద్దేశంతో ప్లాట్ల కొనుగోలుకు ఎక్కువ ఆసక్తి చూపుతారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నోట్లను బ్యాంకుల ద్వారా మార్చుకునే సమయంలో ఇన్కమ్ సోర్స్ వెల్లడించడానికి పడే ఇబ్బందుల నుంచి తప్పించుకోవడానికి వాటిని తీసుకోవడానికి నిరాకరిస్తారు ఈ కారణంగానే రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయి ప్రభుత్వం ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 30 తేదీలోగా మార్చుకోవాలని ఈ నోట్లను తెచ్చి రోజుకు 20 వేల వరకు మాత్రమే మార్చుకోవచ్చని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది . కానీ డిపాజిట్ చేసుకోవడానికి పరిమితి లేదని స్పష్టం చేసింది. అయితే ఈ అన్యుహ నిర్ణయం అన్నమయ్య జిల్లాలోని చాలామంది పెద్దలకు కునుకు లేకుండా చేస్తుంది.

# క్రీడలతో మానసికోల్లాసం

### ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ రమణ

కడప వైద్యవిభాగం, మే 22, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో పాల్గొనడం వల్ల మానసికోల్లాసం, ప్రశాంతత పొందగలరని ఏపీఎస్పీడీసీఎల్ కడప సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ రమణ, రిటైర్డ్ ఎస్ఈ శంకరయ్యలు పేర్కొన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ ఆవరణలో స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో క్రీడోత్స వాలు ఉగాది ముగింపు సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ఉద్యోగులు దిన చర్యలలో క్రీడలు ఎంతో అవసరం అని తెలిపారు. మానసిక ఉల్లాసానికి ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు వారి పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ శ్రీనివాసులు, రాజంపేట డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, కడప, పులివెందుల హరి, శివ నాయక్ కన్‌స్ట్రక్షన్ డీఈ నాగరాజు, విజిలెన్స్ రమేష్, భరణికృష్ణ, ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జా నింధితులు అరెస్టు

### డిఎస్‌పి కేశప్ప

మదనపల్లెక్రైం, మే 22 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ ఎగువ కురవంక పంచాయితీలోని భువనేశ్వరి అమ్మవారి ఆలయ సమీపంలోని సర్వేనెంబర్ 420భూమిని కబ్జా చేసిన కేసులో నిందితున్ని సోమవారం అరెస్టు చేసినట్లు డిఎస్‌పి కేశప్ప, రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. మదనపల్లె పట్టణంలోని అబ్బయ్యగారి వీధికి చెందిన మార్పూరి వెంకటేష్‌కు చెందిన భూమిని సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ జీపితో రిజిష్టర్ చేశారని బాధితుడు గతనెల 21న కోర్టులో ఫిర్యాదు చేయడంతో కోర్టు ఆదేశానుసారం ప్రధాన నిందితురాలైన కోనేటి అలియాస్ కట్టా సులోచనతో పాటు మదనపల్లె పులివెందుల, పాకాల సబ్ రిజిష్టార్లు, మరో పదిమందిపైకేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇదివరకే అనపగుట్టకు చెందిన ములకలచెరువు గోవిందను అరెస్టు చేశామన్నారు. ఈ కేసులో మరో నిందితుడు కట్టా సులోచనాకు బందవువైన కోనేటి వెంకటరమణ సోమవారం బెంగుళూరు రోడ్డులోని అముల్ పాలడెయిరీ సమీపంలో అరెస్టు చేశ్యామన్నారు. మరో నిందితులైన సులోచన, నారాయణరెడ్డి, పూర్ణనందచౌదరిలకు హైకోర్టు కండీషన్ బెయిల్ మంజూరు చేసిందన్నానరు. అలాగే ముగ్గురు సబ్‌రిజిష్టార్లకు కూడా బెయిల్ ఇచ్చిందన్నారు. నరపదన నిందితురాలు రోజు మార్చి రోజు డిఎస్‌పి కార్యాలయంలో హాజరు కావాల్సి ఉంటుందని, మిగిలిన వారు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ ఎదుట వారంలో రెండు రోజులు హాజరు కావాల్సి ఉంటుందని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బెయిల్‌పై ఉన్నవారిపై నిఘా ఉంచామని డిఎస్‌పి తెలిపారు. భూమి మోసాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే కబ్జాదారులపై కేసులతో పాటు అవసరం అయితే రౌడీషీట్లు తెరుస్తామని డిఎస్‌పి హెచ్చరించారు. ఈ కేసులో మిగిలిఉన్న నింఇతులను త్వరలోనే అరెస్టు చేస్తామని డిఎస్‌పి తెలిపారు. ఈకేసు చేదనకు సహకరించిన సిఐ సత్యానారాయణ, ఎస్‌ఐలు చంద్రశేఖర్, సుధాకర్‌లను డిఎస్‌పి అభినందించారు.

# అంగన్వాడి సిబ్బంది ఆగడాలు

ఖాజీపేట, మే 22 ప్రభాతవార్త :

వేసవి సాకుతో కడప జిల్లా ఖాజీపేట మండలంలో అంగన్ వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ కొరవడటంతో సేవలు అరకొరగా అందుతున్నాయి. పర్యవేక్షణ కోరవడటం కారణంగా కేంద్రాలు మూతపడినా సేవలందిస్తున్నట్లు తప్పుడు లెక్కలతో అవకతవకలు, అక్రమాలకు కొదువే లేదు. ఖాజీపేట మండల పరిధిలోని 90 సెంటర్లకు గాను సోమవారం నాడు 20% అంగన్వాడి కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేసినారు అందులోను కేవలం 10% లోనే పిల్లలు ఉంటున్నారు. దీంతో అంగన్ వాడీ కేంద్రాలు బోసిపోతున్నాయి. గత ఏడాది ఇదే ప్రకారం రావులపల్లె పంచాయతీలోని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ గారు అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అప్పుడు సెంటర్ మూసి ఉన్నందున చర్యలు తీసుకుంటారనుకున్నారు. కానీ ఏ చర్య తీసుకోలేదు. అదేవిధంగా ఇప్పుడు కూడా ఎవరు ఏమి చేయలేరన్న ధీమాతో అంగన్వాడి కేంద్రాలు చాలా వరకు డోర్ లాక్‌లో ఉంటున్నాయి. కేంద్రాలు మూతపడితే ఆ కేంద్రాలకు చేరుతున్న పోషకాహారం ఏమైనట్లు ఎవరు తింటున్నారు. నిజమైన లబ్ధిదారులకు అందుతుందా లేక ఏ దారిన వెళుతుంది. ఈ విషయాన్ని, ఈ అక్రమాలను పట్టించుకునే నాధుడు లేరు. గత ఏడాదిలో సెంటర్లు ఓపెన్ చేయలేదన్న సమాచారం అధికారులకు తెలిసినా... ఆ సెంటర్లు నిర్వహించకుండా నిర్వహించినట్లు హాజరు పట్టికలో పూర్తిస్థాయిలో హాజరు వేసుకున్నట్లు తెలిసినా ఏ అధికారి ఏమి చేయలేకపోయారు. లబ్ధిదారులకు నిజమైన ఆహారం ఎప్పుడు అందుతుందో తెలియని పరిస్దితి. నలుగురు సూపర్వైజర్ లు ఒక సిడిపివో వున్నా కనీసం సెంటర్లను తనిఖీ చేయడం ఎక్కడ జరగడం లేదు. మహిళా పోలీసులు ఇందులో భాగంగా విజిట్ చేయాల్సి ఉంది సచివాలయంలో కూర్చుని అరా తీయడానికే వీరికి సమయం సరిపోతుంది. దయచేసి ఇప్పటికైనా కేంద్రాలల్లో తనిఖీ నిర్వహించి పిల్లలకు సరైనా పోషకాహారన్ని సరఫరా చేసి అవకతవకలను నివారించేలా చర్యలు తీసుకొవాలని, పూర్తిస్దాయి లబ్దిదారులకు న్యాయం జరగడం లేదనీ లబ్దిదారులు వాపోతున్నారు అంగన్ వాడి కేంద్రంలో ఉన్నది ఇద్దరు , హాజరు పది మంది పిల్లలకు వేసి లబ్ది దారులకు రావాల్సిన పోషకాహారాన్ని సిబ్బంది పంచుకుంటున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి లబ్ది దారులు కోరుకుంటున్నారు

# రాయచోటి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాల్టిగా తీర్చిదిద్దుదాం

### మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, మే 22 ప్రభాతవార్త

సమిష్టి కృషితో రాయచోటిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దు దామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష అధ్యక్షతన సోమవారం జరిగిన రాయచోటి మున్సిపల్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికలుతో మున్సిపాలిటీ అభివృద్ధికి మున్సిపల్ పాలక వర్గం కృషి చేద్దామన్నారు. అత్యవసర పనులకు, పారిశుధ్యం మెరుగుదలకు, సుందరమైన రహదారుల నిర్మాణాలకు ,పట్టణ సుందరీకర ణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. రూ 8 .17 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులుతో ఏక కాలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమన్నారు. సచివాలయ వార్డు అభివృద్ధికి గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వా రా వస్తున్న రూ. 20 లక్షల నిధుల చొప్పున 25 సచివా లయాలుకు రూ 5 కోట్ల నిధులు వస్తున్నాయని,రూ 12 కోట్ల అదనపు నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను ముమ్మరం చేద్దామన్నారు.రూ 1.40 కోట్ల నిధులుతో చేపట్టిన మున్సిపల్ సభాభవన నిర్మాణపు పనులను ఆగస్టులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.కౌన్సిల ఆమోదయోగ్యంతో సభాభవనానికి వైఎస్ఆర్ సభా భవనం అని పేరు పెడదామన్నారు. రోల్ మోడల్ గా డైట్ హాస్టల్ ప్రాంగణంలో చేపట్టిన పార్క్ ల నిర్మాణం,వాకింగ్ ట్రాక్ తదితర పనులు రోల్ మోడల్ గా నిలవాలని ఎంఎల్ఏ ఆకాంక్షించారు. ఎస్ ఎన్ కాలనీలో నూ పార్క్ ల నిర్మాణాల ను చేపడతామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల కనెక్టివిటీని పెంచుదామని కౌన్సిలర్లు, అధికారులుకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు.గున్నికుంట్ల రహదారిలో వీధిలైట్లును పెంచాలన్నారు. ఠాణా, గాంధీ బజార్,కంసల వీధి,బయారెడ్డి హాస్పిటల్ ప్రాంతాల రహదారులను విస్తారణాభివృద్ధి చేద్దామ న్నారు. రూ 2 కోట్ల సోలార్ నిధులతో స్టేడియం నిర్మాణపు పనులను ప్రారంభించామన్నారు. రూ 2 కోట్ల నిధులుతో నగరవనం పనులు ప్రారంభమయ్యాన్నారు. రూ 1.50 కోట్ల నిధులుతో శిల్పారామం పనులు వచ్చే నెలలో ప్రారంభమవుతాయన్నారు. జూలై రెండో వారంలోగా వందపడకల ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. వెలిగల్లు పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులును ఆదేశించారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులకు మహర్దశ కలిగిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పట్టణంలో 4 అర్బన్ హెల్త్ సెంటర్లను అందరికంటే ముందుగా అందుబాటులోకి తెచ్చుకున్నామ న్నారు. పాఠశాలలు బలోపేతం అయినందున మెరుగైన విద్యాబోధన జరగాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగచేసినా, లంచం తీసుకున్నా సహించనని అధికారులును, సిబ్బందిని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.మున్సిపాలిటీలో ఏదైనా పనుల కోసం లంచాలు ఇవ్వక పోతే కొర్రీలు వేస్తున్నారన్న మచ్చ ఉందన్నారు. చిత్తశుద్ధి, నిజాయితీ లుతో ప్రజలకు మేలు చేసేలా కృషిచేసి ప్రజా మన్ననలను పొందాలన్నారు. తప్పు చేసేవారిపై చర్యలు తప్పవని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, తహశీల్దార్ ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వర్షం, ఈదురు గాలులతో నెలకొరిగిన మామిడి చెట్లు

### నష్టపోయిన మామిడి రైతులు





గాలివానకు నెలకొరిగిన మామిడి చెట్లు, ఈదురు గాలులకు రాలిన మామిడి కాయలు

వీరబల్లి, మే 22 ప్రభాతవార్త :

మండలంలో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కురసిన వర్షానికి మామిడి చెట్లు నెలకొరిగాయి దీంతో చెట్లకు ఉన్న కాయాలన్నీ పూర్తిగా రాలిపోవడం జరిగింది. రైతులు పూర్తిగా నష్టపోవడమే గాకుండా ఆందోళనకు గురియ్యారు. మండలం లో రైతులు దాదాపు 80 శాతం మామిడి తోటల మీద అదారపడి జీవనం సాగిస్తున్నారు. మనండలంలో ఏ గ్రామము వెళ్లినా మాముడి రైతులు నెలకొరిగిన చెట్లు చూపిస్తూ, రాలిన మామిడి కాయలు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా వచ్చే ఈదురు గాలలకు, నష్టపోక తప్పడం లేదు . ఉన్న కాయలు కోసుకొని వ్యాపారస్తుల దగ్గరికి వెళితే కనీసం గిట్టుబాటు ధర కూడా ఇవ్వడం లేదంటున్నారు ఒకపక్క రైతులు వర్షాలకు నష్టపోతూ ఉంటే మరోపక్క వ్యాపారస్తులు, దళారులు కలసి మోసం చేస్తున్నారు. చివరికి దళారులే లబ్ది పొందుతున్నారు. కష్టపడి పని చేసిన రైతుకీ మాత్రం అప్పుల భాదలు తప్పడం లేదు. నష్టపోయిన మామిడి రైతులను గుర్తించి వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించిన ఆర్థికంగా ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.

# కొత్త కార్యవర్గం ఏర్పాటు



ప్రొద్దుటూరు అర్బన్, మే 22

ప్రభాతవార్త :

ఏపీ రాష్ట్ర మాలమహానాడు జాకట విజయశేఖర్ వర్గం కడప జిల్లా కమిటీ కొత్త కార్యవర్గం స్థానిక ఎన్జీ హోమ్ లో ఏర్పాటయింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ మాట్లాడుతు కొత్తగా కార్యవర్గ సభ్యత్వం ఏర్పాటు జరిగిందని,కడప జిల్లా గౌరవ సలహాదారులుగా ఎన్ లక్షినరసయ్య ను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా యామవరం కిరణ్ ను, జిల్లా సెక్రటరీ గా ఏటూరి పవన్ ను, జిల్లా యూత్ వైసు ప్రెసిడెంట్ గా సి యోగి, ప్రొద్దటూరు మండల, కార్యదర్శిగా సి ఓబులేసును, మరో పది మందికీ సభ్యత్వం ఇవ్వడం జరిగిందన్నారు.ఆ రోజుల్లో డాక్టర్ అంబేద్కర్ మాట్లాడుతు, నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావ్, మీ బానిసత్వాని మీరే పొగట్టుకోవాలి బహుజనులకు రాజ్యాధికారం రావాలని ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీలను కలుపుకొని పోతే సాధిస్తామన్నారు.జై భీమ్ జోహార్ డాక్టర్ అంబేద్కర్ అని నినదించారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా వైసు ప్రెసిడెంట్ కే రాభార్ట్,జిల్లా మహిళా అధ్యక్షురాలు డి రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు,ప్రొద్దటూరు తాలూకా అధ్యక్షులు జె మధు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు స్వరూప్ మునెయ్య, సురేష్ బాబు,సతీష్ నందు మహేష్, నాగేంద్ర, అంజనేయులు పాల్గొన్నారు.

# ఆధునిక సమాజానికి ఆద్యుడు రాజారామ్ మోహన్ రాయ్ : జెవివి



ప్రొద్దుటూరు అర్బన్, మే 22 ప్రభాతవార్త :

ఆధునిక సమాజానికి ఆద్యుడు రాజారామ్ మోహన్ రాయ్ అని పుట్టపర్తి సాహితీపీఠం కార్యదర్శి రచయిత జింకా సుబ్రహ్మణ్యం అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాజారామ్ మోహన్ రాయ్ జయంతి కార్యక్రమాన్ని జెవివి ప్రధాన కార్యదర్శి సునీత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాజారామ్ మోహన్ రాయ్ బహుభాషా కోవిధుడని స్త్రీ విద్యను, వితంతు వివాహాలను ప్రోత్సాహించారని బాల్య వివాహాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా సంఘ సంస్కరణ గావించారని ఆంగ్ల విద్యను ప్రోత్సహించారని అన్నారు. "మంచి చేయండి - మంచిగా ఉండండి" అని ప్రజలకు హితబోధ గావించారని అన్నారు. ఈయన మరణించిన తర్వాత ఇంగ్లాండ్ లో ఒక వీధికి ఆయన పేరు పెట్టారని విగ్రహం కూడా అక్కడ పెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, కో ఆర్డినేటర్స్ జాహ్నవి, అక్షయ, హాసిని, యోచిత, జావెద్, అద్నాన్, నిఖిల్ తేజేష్, చరణ్, హర్ష విద్యార్థులు పాల్గొన్నారు.

# మైలవరం దక్షిణ కాలువ మట్టి తరలింపు?



కమలాపురం, మే 22,

ప్రభాతవార్త:

కమలాపురం మండలం పందిళ్లపల్లె, గొల్లపల్లె వరకు ఉన్న మైలవరం దక్షిణ కాలువ వెంబడి ఉన్న మట్టిని కొందరు జేసీబీతో తవ్వి ట్రాక్టర్లతో వేరే చోటికి తరలించడం విశేషం. వర్షాలు వచ్చినప్పుడు మైలవరం దక్షిణ కాలువకు గండి పడడం ఖాయమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పండ్ల తోటల పెంపకంపై సహకారమందించండి

## ఏపీఎం గంగాధర్



తంబళ్లపల్లె, మే 22,

ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని సంఘ మిత్రలు, మహిళా సమైక్య సభ్యులు, మహిళా సంఘాలు పండ్ల తోటల పెంపకంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఐకేపీ ఏపీఎం గంగాధర్ సూచించారు. సోమవారం ఉపాధి హామీ ఏపీవో రామన్న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో రైతులకు నీటి ఆదాతో పాటు అధిక దిగుబడులు సాధించుటకు పండ్ల తోటల పెంపకం ఎంతో లాభదాయకమని అవగాహన కల్పించాలన్నారు. ఏపీవో రామన్న మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకంతో ఇప్పటికే మండలంలో చాలా మంది రైతులు సత్ఫలితాలు పొందారని భవిష్యత్తులో సైతం విద్యుత్తు, నీరు, శ్రమ తక్కువతో అత్యధిక లాభాలు సాధించవచ్చున్నారు. మహిళా సంఘాలు గ్రామాల్లో రైతులను అవగాహన పరిచి వారికి కావాల్సిన పండ్ల తోటల మొక్కలను పంపిణీకి సహకరిస్తామని చెప్పారు. పండ్ల తోటల మొక్కలు మామిడి, అల్లనేరేడు, దానిమ్మ, సపోట లాంటి మొక్కలు ఉపాధి హామీ ద్వారా పొందవచ్చుని ఈ చక్కటి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొనేలా మహిళా సంఘాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కెజీపీజీసెట్ 2కె23 నిర్వహణ



కడప, మే 22, ప్రభాతవార్త:

2023-24 విద్యా సంవత్సరానికి ఎమ్‌బీఏ, ఎంసీఏలో చేరబోయే ఆశావహులకు ఆదివారం 21.05.2023 వ తేదీన మాక్ కేజీపీజీసెట్ -2కె23 విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు కడప, చిత్తూరు జిల్లాల నుండి బీ ఏ, బీ కాం, బీఎస్సీ, బీబీఏ, బీ టెక్, బీ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని కళాశాలమేనేజ్మెంట్ ఆఫ్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ మోహన్ తెలిపారు. విజయవంతంగా ముగిసిన ఈకేజీపీజీ సెట్ -2కె23 నిర్వహణ సిబ్బందిని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ ఆఫ్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ మోహన్ , అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ నాణెములు, కరెన్సీ నోట్లు ప్రదర్శన



ప్రొద్దుటూరు, మే 22 ప్రభాతవార్త :

పౌర గ్రంథాలయశాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ స్కూలు నందు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో భాగంగా సోమవారం విశ్రాంత ఉపాధ్యాయుదలైన సదాశివా రెడ్డి 210 దేశాల నాణెములు 110 దేశాల కరెన్సీ నోట్లపై విద్యార్థులకు అవగాహన కొరకు ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ప్రదర్శనను ఏర్పాటుచేసినందులకు రచయిత జింకా సుబ్రమణ్యం హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి సదాశివారెడ్డిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, హైస్కూలు సిబ్బంది వీరారెడ్డి ఓబులేసు రెహ్మాన్ ఖాన్ శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బండలాగుడులో మైదుకూరు ఎద్దులకు మొదటి స్థానం



దువ్వూరు, మే 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూదూరు గ్రామంలో పెద్దమ్మ, చిన్నమ్మ తల్లి దేవర ఉత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు ఆసక్తిగా సాగాయి. ఈ పోటీలో 10 జతలు ఎద్దులు పాల్గొనగా ఒకదానికొకటి పోటాపోటీగా లాగాయి. చివరగా మైదుకూరుకు చెందిన వెంకటేష్ యాదవ్ ఎద్దులు ప్రథమ స్థానం సాధించి రూ.50వేలు గెలుచుకున్నాయి. బాపట్ల జిల్లా వేటపాలెం చెందిన శివకృష్ణ ఎద్దులు 2వ స్థానాన్ని, నంద్యాల జిల్లా జిల్లెల్ల గ్రామానికి చెందిన రవితేజ రెడ్డి ఎద్దుల 3వ స్థానం, నంద్యాల జిల్లా చిన్నకానాల గ్రామానికి చెందిన చెన్నారెడ్డి ఎద్దులు 4వ స్థానం, మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లెకు చెందిన విశ్వనాథరెడ్డి ఎద్దులు 5వ స్థానం సాధించాయి. వీరికి వరుసగా రూ.40, రూ.30, రూ.20, రూ.10వేలు అందజేశారు.

# పైపులైన్ తీసి మరమ్మతులు చేయండి



ఓబులవారిపల్లె, మే 22, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లెలో పైపులైను లీకేజీలు ప్రతి నిత్యం ఏదో ఒక చోట లీకేజీ అయ్యి వర్షపు కలుషితం కావడంతో ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందని విమర్శలున్నాయి. పైపులైను లీకేజీ అయ్యి రోడ్డుపై నీరు ప్రవహించడంతో పాదాచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. మంచినీటి కుళాయిలో లీకేజీ కావడంతో డ్రైనేజీ నీరు పైపులైన్‌లో కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు సర్పంచ్ చొరవ చూపి పైపులైను లీకేజీ మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జగనన్న కాలనీలలో పనులు వేగవంతం చేయాలి

## - ఎండీవో విజయారావు



ఓబులవారిపల్లె, మే 22, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలోని ముక్కవారిపల్లె, కొర్లకుంట, పెద్దఓరంపాడు తదితర పంచాయతీల్లో ఉన్న జగనన్న కాలనీలలో ఎండీవో విజయారావు సుడిగాలి పర్యటే చేశారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ఇళ్లలో త్వరగా చేరేలా ఇంటి యజమానులు దగ్గరుండి పనులు పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ అధికారులు ప్రతి రోజు లబ్ధిదారులతో సమావేశమై ఇంటి పనుల గురించి చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌ఛార్జి ఏఈ ఓబులేసు, అసిస్టెంట్ ఇంజినీర్లు, వర్క్ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యం



కడప వైద్యవిభాగం, మే 22,

ప్రభాతవార్త:

కడప నగరంలోని 38వ డివిజన్ బిస్మిల్లా నగర్‌లో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు నాయకత్వాన్ని బలపరుస్తూ 50 కుటుంబాల సభ్యులు ఆదిల్ మరియు ఆరీఫ్ ఆధ్వర్యంలో తెదేపాలో చేరడం జరిగింది. వారికి అమీర్‌బాబు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అమీర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబునాయకత్వం ఎంతో అవసరమని యువతకు ఉపాధి హామీ ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఆయనదే అని చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధిని యువత ఎన్నడూ మరువరని అంతే కాకుండా ఈ రాష్ట్రానికి సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. తన బాబాయిని చంపిన ఎంపీ అవినాష్‌రెడ్డిని వెనకేసుకొని రావడం హేయమైన చర్య అన్నారు. అందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐ ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉందని అమీర్‌బాబు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, వార్డు ఇన్‌ఛార్జిలు కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, బండి జయశేఖర్, ఆరీఫ్ షేక్ ఇజాస్, నిజాం బాషా, సాబు జిలానీ బాషా, హుసేన్, ఖాజాపీర్, జాకీర్ హుసేన్, రెహమాన్, మగ్దుం పీర్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు మాకు చూపించి న్యాయం చేయండి

## - జెడ్‌హెచ్‌డీసీ భూముల బాధిత రైతులు



ఓబులవారిపల్లె, మే 22,

ప్రభాతవార్త:

అవి కలెక్టర్ పేరు పైన ఉండే భూములు. ఆ భూములు పేద దళిత రైతులకు పట్టాల రూపంలో గత 45 సంవత్సరాల క్రితం ఇవ్వడం జరిగింది. అయితే ఈ భూములకు రైతులకు ఆ భూములపై ఎటువంటి హక్కులు ఉండవు. ఆ భూములు కలెక్టర్ పేరుపైనే కలెక్టర్‌కే హక్కు ఉంటుంది. అయితే కొంత మంది ధనాశతో జెడ్‌హెచ్‌డీసీ భూములను కూడా సాగు చేసుకొని జీవనోపాధిగా ఆ భూమిలో పంట పండించి ఫల సాయం ద్వారా జీవనోపాధి పొందాలనే ప్రభుత్వ లక్ష్యం. అయితే వీటికి విరుద్ధంగా కొందరు ఆ భూములను అగ్రవర్ణాల వారికి విక్రయిస్తూ కొంత మంది బినామీ పేర్లతో భూములను ఆక్రమించి యథేచ్ఛగా సాగు చేసి ఆక్రమణలో ఉంచుకున్నారనే ఉద్దేశంతో కొంత మంది రికార్డులు కూడా అర్హులైన రైతుల భూములు గల్లంతు చేసి ఎక్కడున్నాయో తెలియకుండా చేశారని తహసీల్దార్‌పీర్‌మున్నీకి బాధిత రైతులు సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా వినతిపత్రం అందజేశారు. చిన్నఓరంపాడు, జ్ఞానంపల్లె, ఐలరాజుపల్లె, దళిత గ్రామాల రైతులు పెద్దఎత్తున తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని వారి బాధలను, వారి భూ రికార్డులు అందజేసి మా మొర ఆలకించి మాకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో గత వారం రోజులుగా ఎన్‌హెచ్ రోడ్డుకు కొంత మంది భూములు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం తీసుకోవడంతో ఎకరాకు రూ.8లక్షలు ప్రభుత్వం నష్టపరిహారం రైతులకు అందిస్తోందని దీంతో ఒక్క సారిగా రైతుల్లో ఉండే ఆక్రోశం హక్కు కట్టలు తెంచుకుందని చెప్పవచ్చు. కొంత కాలంగా వారి భూములు ఎక్కడున్నాయో తెలియని వారు కూడా భూ సర్వేతో బట్టబయలు కావడంతో అర్హులైన పేద రైతులకు గతంలో ఇచ్చిన పట్టా ఆధారంగా ప్రతి ఒక్కరికి భూముల హద్దులు చూపేలా రెవెన్యూ అధికారులు రెండగులు ముందుకు వేయడం ఎంతో ఆనందంగా ఉందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అర్హులైన రైతులకు భూమి అందుతుందా లేదా అనేది వేచి చూడాల్సిందే అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

# వైవియు బోటానికల్ గార్డెన్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మంత్రి



వైవీయూ, మే 22 ప్రభాతవార్త :

యోగి వేమన విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ చిత్ర ప్రదర్శనను అటవీ శాఖ రాష్ట్ర మంత్రి పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయంలో" అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం - 2023" సందర్భంగా నిర్వహించిన ఎగ్జిబిషన్లో యోగి వేమన విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ స్టాల్ ఆచార్య "ఎ. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎర్రచందనం ప్రాజెక్ట్ బ్రోచర్‌ను ఆంధ్రప్రదేశ్ అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైవియూ నుంచి వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ రాజగోపాల్ రెడ్డి, స్కాలర్లు సునీల్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# సిఎం జగన్ వెంటనే రాజీనామా చేయాలి

## టిడిపి బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి చుక్కల వేణుగోపాల్ డిమాండ్



ప్రొద్దుటూరు, మే 22, ప్రభాతవార్త:

మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి కేసులో నేరారోపణలలు ఎదుర్కొంటూ సిపిఐ విచారణకు సహకరించని కడప ఎంపీ అవినాష్ రెడ్డికి సహ కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే సీఎం పదవికి రాజీనా మా చేయాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శుక్ర వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. వైయస్ వివేక హత్య కేసులో నాలుగేళ్లుగా సిబిఐ విచారణ జరుగు తున్న నేపథ్యంలో ఎంపీ అవినాష్ రెడ్డి నిందితులుగా పేర్కొన్నారని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 19న సిబిఐ విచారణకు హాజరుకావాలని అవినాష్ రెడ్డి కి కానీ హాజరవుతానన్న ఎంపీ అవినాష్ రెడ్డి చివరి నిమిషంలో తన తల్లికి గుండెపోటు వచ్చిందన్న సాకుతో ఆసుపత్రిలో దాక్కున్నారని విమర్శించారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డి వ్యవహారాలను ప్రచారం చేస్తున్న మీడియాపై దాడులు చేయడం అన్నారు. వారిని మీడియాపై దాడులు చేసిన వారిని శిక్షించాల్సిన పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి నేరస్తులకు సహకరించినట్లు లేదన్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గరవ డ్డాయని ఆయన హెచ్చరించారు. పార్లమెంట్ బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బరాజు టిడిపి దేవాంగ సాధికార కమిటీ కన్వీనర్ అమరావతిన నాగ సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

# సక్రమంగా బాడుగలు చెల్లించి శివాలయం అభివృద్ధికి సహకరించండి

## శివాలయంపై చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి



ప్రొద్దుటూరు, మే 22, ప్రభాతవార్త:

పొద్దుటూరు పట్టణంలోని శ్రీ అగస్తేశ్వరస్వామి దేవాలయానికి సంబం ధించిన వ్యాపార సముదాయానికి చెందిన గదుల బాడుగలను సక్రమంగా చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురాం రెడ్డి విజ్ఞప్తి చేశారు సోమవారం సాయంత్రం దుకాణాల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గదుల బాడుగలు చెల్లించడంలో నిర్లక్ష్యం తగదని సూచించారు ఇప్పటికీ చాలామంది మరదలు చెల్లించలేదని సక్రమంగా చెల్లించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఆలయంలో భక్తులకు ఎలాంటి అర్హతలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి సౌకర్యం కలిగిన ఆలయంలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు అలాగే ఆలయంలో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పరిధిలోని గదుల బాడుగుల యజమానులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



మైదుకూరు, మే 22 ప్రభాతవార్త :

మైదుకూరు పట్టణంలోని బద్వేలు రోడ్డు విలియమ్స్ నగర్ కు సమీపాన ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటారు బైకు నుంచి కిందపడి గాయాలై చికిత్స పొందుతూ దాసరిగాండ్ల ప్రసాద్ (62)అనే వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ఐ చంద్రమౌళి తెలిపారు. విలియమ్స్ నగర్ కు చెందిన ప్రసాద్ తన కుమారుడు మాధవయ్య తో కలిసి బైకు పైన పొలానికి వెళుతుండగా పంది అడ్డం రావడంతో అదుపుతప్పి బైక్ క్రింద పడటంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ప్రసాదు ను చికిత్స కోసం 108 అంబులెన్స్ లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ దాసరి గాండ్ల ప్రసాద్ మృతి చెందినట్లు వివరించారు.కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ చంద్రమౌళి తెలిపారు.

# నాటు సార తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

## ఎస్.ఐ. చంద్రశేఖర్



రామసముద్రం, మే 22, ప్రభాతవార్త:

రామసముద్రం మండలం అరికెల పంచాయతీ చింపరపల్లి గ్రామం వద్ద పత్రపల్లి తండాకు చెందిన మూడే బాలాజీ నాయక్ ఇతను అనుమానాస్పదంగా ఒక సంచిలో ప్లాస్టిక్కు ఉంచుకొని దానిని తీసుకుని వెళుతుండగా ఇతను పోలీసులు చూసి వెంటనే పత్రవల్లి వైపుకు పరిగెత్తుండగా అతడిని ఎస్ చంద్రశేఖర్ మరియు పోలీస్ సిబ్బంది అతడిని వెంబడించి పట్టుకునిగా అతని సంచిని తనిఖీ చేసి ఎవరు నువ్వు ఎక్కడ నువ్వు నడగా అతను తడబడుతూ కొద్దిసేపటికి నేను నాటు తరలిస్తున్నానని అడ్డకొండ అనుకుని ఉన్న ప్రాంతాలకుప్లాస్టిక్ సంచిలో 5 లీటర్ల క్యాను పెట్టుకుని ఒక తాను తరచు లీటరు నాటుసాలను వారికి వంద రూపాయలకి విక్రయం చేస్తున్నానని అతనే ఒప్పుకున్నాడు తదుపరి ముద్దాయిని పై ఎస్ఫై కేసు నమోదు చేశారు.

# రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన అగ్రికల్చరల్ జెడి



పెద్దతిప్పసముద్రం, మే 22

ప్రభాతవార్త :

పిటిఎం మండలంలోని సంపతికోట. తుమ్మరకుంట. రాపూరి వారి పల్లి .బూర్లపల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అగ్రికల్చర్ అధికారిని ఉమా మహేశ్వరి శనివారం రోజున పర్యటించి పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాల తనిఖీల అనంతరం ఈ సందర్భంగా ఆర్బికే లోని రికార్డులు. విత్తన కాయలు రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా సకాలంలోనే అందించాలన్నారు. రైతులకు కావలసిన ఖరీఫ్ సాగుకు సరిపడే విత్తనాలను అందజేశామని ఆమె అన్నారు. అయితే రైతు భరోసా కేంద్రాల్లో పని చేసే సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని అలా కాకుండా ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా రైతులకు ఆర్ బి కే ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలను సక్రమంగా అందించాలని ఆమె అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది ఎవరైనా అక్ర మాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని అగ్రికల్చరల్ జేడీ ఉమా మహేశ్వరి తెలిపారు. పాస్ బుక్కు ఉన్న ప్రతి రైతుకు ఎరువులు విత్తన కాయలు సకాలంలో అందించాలన్నారు. బూర్లపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అగ్రికల్చరల్ అధికారిని ప్రేమలత. గ్రామ పంచాయతీల సర్పంచులు. సచివాలయాల సిబ్బంది. రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# కథా చక్రవర్తి కేతు విశ్వనాథ రెడ్డి

బద్వేలు, మే 22 ప్రభాతవార్త :

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, కథల చక్రవర్తి కేతు విశ్వనాథ రెడ్డి అని కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు నివాళులర్పించారు. కేతు విశ్వనాథ రెడ్డిని బద్వేలుకు పిలిపించి ఆయనచే బద్దెన కళాపీఠం ప్రారంభింప చేసి, కేతుకు బద్వేలు కవి పేరుతో పురస్కారం అందచేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. సాహితీ కథా ప్రపంచానికి పెద్ద దిక్కుగా వున్న కేతు విశ్వనాథ రెడ్డి మరణం సాహితీ లోకానికి తీరని లోటు అని శ్రద్ధాంజలి ఘటించారు. వినయశీలి, గుణశీలి అయిన కేతు విశ్వనాథ రెడ్డి కవులకు, కళాకారులకు, కథా రచయితలకు సర్వజన ప్రీతి పాత్రుడై పేరు పొందారన్నారు. కేతుకు ఆత్మ శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులకు హనుమంతరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రైతులకు జీలుగలు పంపిణీ



వీరబల్లి, మే 22 ప్రభాతవార్త :

మండలంలోని మట్లి గ్రామపంచాయతీలో సోమవారం ఆ గ్రామ సర్పంచ్ నాగార్జున చారి ఆధ్వర్యంలో రైతుకు జిలుగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.బి.కె సెంటర్ నందు రైతులకు ఇప్పటివరకు 300 కేజీలు జీలగలు వచ్చాయని వాటిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు అలాగే జిలుగులు కావలసిన రైతులు తమ పేర్లు నమోదు చేసుకుంటే అవసరం మేర తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.బికే సిబ్బంది మంజూష, పుల్లగూర కేశవులు, వార్డ్ మెంబెర్ నరాయణ, రాజు, మాదితాడు రాజా రెడ్డి, పూలగూర ధర్మయ్య, నందలూరు నాగ బసి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోకస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

## - ఏరియా కోఆర్డినేటర్ సురేష్‌కుమార్



తంబళ్లపల్లె, మే 22, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని మహిళా సంఘాలు లోకస్ యాప్‌ను సద్వినియోగం చేసఉకోవాలని ఐకేపీ ఏరియా కోఆర్డినేటర్ సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీలు మొత్తం దేశవ్యాప్తంగా ఈ లోకస్ యాప్ ద్వారానే నిర్వహించడం జరుగుతోందన్నారు. మహిళా సంఘాలకు చెందిన రుణాలు పొందడం, రుణాలు తిరిగి చెల్లించడంతో పాటు సంఘాలలో జరిగే కార్యక్రమాలన్నీ ఈ లోకస్ యాప్ ద్వారానే నిర్వహించాలని సూచించారు. . ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ లోకస్ యాప్‌ను మహిళా సంఘాలకు అవగాహన కల్పించడంలో సంఘ మిత్రలు ప్రత్యేక శ్రద్ధ చూపించి భవిష్యత్తులో ఈ యాప్ ద్వారానే మొత్తం ఆర్థిక లావాదేవీలు నడపాలని సూచించారు. అనంతరం లోకస్ యాప్‌పై మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ప్రెసిడెంట్ కుమారి మండలంలోని సీసీలు సూర్యనారాయణ, రమణ, శ్రీనివాసులు, మహిళా సమైక్య సభ్యులు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల పంపిణీపై డేగకన్ను వేయండి

## - తహసీల్దార్ భీమేశ్వరరావు

తంబళ్లపల్లె, మే 22, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని చౌక దుకాణాలలో పౌరసరఫరాలపై వీఆర్వోలు డేగ కన్ను వేయాలని తహసీల్దార్ భీమేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం ఆయన వీఆర్వోలతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ ఈ మధ్య పౌరసరఫరాల బియ్యం పంపిణీలో తక్కువ తూకాలు వస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై వీఆర్వోలతో పాటు వీఆర్ఏలు సైతం స్టోర్ డీలర్లతో పాటు నిత్యావసర సరుకుల పంపిణీపై నిఘా పెంచాలన్నారు. అదే విధంగా వీఆర్వోల దగ్గర పెండింగ్‌లో ఉన్న పాస్ బుక్కులు ఉంటే వెంటనే పరిష్కరించాలని రైతులను రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పుకోరాదని హితవు పలికారు. రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి తద్వారా వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ సమీక్షలో ఆర్ఐ రవి, సర్వేయర్ సుబ్రమణ్యం, మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# అగ్నివీర్ ఆర్మీకి ఎంపికైన సాయిపరమేశ్వర విద్యార్థులు

జమ్మలమడుగు, మే 22, ప్రభాతవార్త:

జమ్మలమడుగు సాయిపరమేశ్వర డిగ్రీ కళాశాలకు చెందిన 9 మంది విద్యార్థులు అగ్నివీర్ ఆర్మీకి ఎంపికయ్యారు. ఏప్రిల్ 17వ తేదీ నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా ఇండియన్ ఆర్మీ వారు నిర్వహించిన రాత పరీక్షలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి తెలిపారు. తమ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు గురుమోహన్, లక్ష్మీ గణేష్, సుధీర్, యశోదాకృష్ణ, వేణుగోపాల్, నాగిరెడ్డి, హేమత్‌కుమార్‌లు ఎన్ఎస్ఎస్‌కు చెందిన నాగేంద్రబాబు, పవన్‌లు ఎంపికయ్యారన్నారు. వీరికి తమ ఎన్‌సీసీ యూనిట్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చామని వీరంతా జూన్ నెల చివరలో జరిగే ఫిజికల్ టెస్ట్‌లో పాల్గొంటారన్నారు. ఎంపికైన అగ్నివీర్‌లను కళాశాల ప్రిన్సిపల్, ఎన్‌సీసీ ఆఫీసర్ రాజు, అధ్యాపకులు అభినందించారు.

# బి.కొత్తకోటలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయండి

## - ఏపీ ఆర్టీసీ ఛైర్మన్‌కు ఎమ్మెల్యే వినతి



బి.కొత్తకోట, మే 22, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి.కొత్తకోటలో ఆర్టీసీ డిపోను పునరుద్ధరించాలని ఏపీ రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డిని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. సోమవారం ఎమ్మెల్యే ఆర్టీసీ ఛైర్మన్‌తో సమావేశమై తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచాలని ప్రముఖ పర్యాటక కేంద్రాలైన హార్సిలీహిల్స్, తంబళ్లపల్లె మల్లయ్యకొండ, పెద్దేరు ప్రాజెక్టులకు నిత్యం వేలాది మంది పర్యాటకులు వస్తుంటారని ప్రముఖ పట్టణాల నుంచి సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. బి.కొత్తకోటలో ఆర్టీసీ డిపో ఏర్పాటైతే బెంగళూరు, కడప, అనంతపురం, తిరుపతిలతో పాటు ప్రముఖ పట్టణాలకు బస్సు సర్వీసులు గతంలో ఉండేవని గత పాలకుల పుణ్యాన ఆర్టీసీ డిపో మూతపడిందని డిపో వెంటనే ప్రారంభిస్తే బి.కొత్తకోటకు పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. ఈ విషయమై ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి ఎమ్మెల్యే సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారానికి త్వరలో చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు.

# గ్రామాలలో ప్రజలఐకమత్యంతో శాంతిని నెకొల్పుదాం - రాచమల్లు



రాజుపాళెం, మే22, ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజలందరు ఐకమత్య ంగా జీవనం సాగించాలని దాంతో శాంతిని నెలకొల్పదాం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గోపల్లె గ్రామంలో సోమవారం పురాతన శివాలయం జీర్ణోద్ధరణ కార్యక్రమంనకు తన వంతుగా గతంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో గ్రామప్రజలకు ఇచ్చిన మాటప్రకారంలయ నిర్మాణంనకు ఎమ్మెల్యే రాచమల్లు రూ.10లక్షలు సొంతనిధులు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కక్షలు,పగలు రూపుమాపుటకు గ్రామాలలోభక్తి మార్గం మంచిదని సనాతన ధర్మం, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుటకు నావంతు పాటుపడతానని అందుకు సహాయసహకారం అందిస్తానని తెలిపారు. రామాయణంలోని ప్రతి ఘట్టం మనం ఆచరించాల్సిన సందేశం ఉందని అంటూ రాక్షసులు, దేవతలకు వ్యత్యాసం వారివారి ఆలోచవిధానం,చేసేప్రవర్తనలతో వారు ఆలా మారుతారని మనసుల పనితీరును మార్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీ కుమారి, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి,వైసిపి నాయకులు పోరెడ్డి నరశింహ్మారెడ్డి,జింకా విజయలక్ష్మీ, సూర్యనారాయణరెడ్డి, పట్టాభిసీతారామిరెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి,మధుసూధన్‌రెడ్డి, రంగారెడ్డి, జ్ఞానానందులు పాల్గొన్నారు..

# నేటి నుంచి ఎడమడకలో దేవర ఉత్సవాలు

దువ్వూరు, మే 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడమడక గ్రామంలో వవెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవర ఉత్సవాలు 23, 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు, బుధవారం గ్రామ పొలి, బోనాలు, జాతర, 25న జూనియర్ కేటగిరిలో ఎద్దులకు బండలాగుడు ఎపోటీలు ఉంటాయని ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దులకు రూ.75వేలు, రూ.50వేలు, రూ.30వేలు, రూ.10వేలు బహుమతులు అందజేస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

# బి.కొత్తకోటకు నటుడు శరత్ బాబుకు విడదీయని బంధం

బి.కొత్తకోట, మే 22, ప్రభాతవార్త:



ప్రముఖ నటుడు శరత్‌బాబుకు బి.కొత్తకోట మండలంతో విడదీయరాని బంధం ఏర్పడింది. ఆయన ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంపై బి.కొత్తకోట మండలంతో పాటు హార్సిలీహిల్స్‌లోని అధికారులు, ప్రజలు సంతాపం ప్రకటించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలం ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్‌లో ఆయనకు సొంత భవనం ఉండడంతో ఆయన తరచూ రాకపోకలు సాగించేవారు. దీంతో ఆయనకు హార్సిలీహిల్స్‌లోని అధికారులు, ప్రజలతో పాటు బి.కొత్తకోట మండలంలోని ప్రజలకు విడదీయరాని బంధం ఏర్పడింది. ఆయన హార్సిలీహిల్స్‌లోని ఏనుగు మల్లమ్మ ఆలయం అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు స్థానిక ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. శరత్‌బాబు ఎప్పుడు హార్సిలీహిల్స్‌కు వచ్చినా స్థానిక ప్రజలు, అధికారులతో ఆప్యాయంగా పలకరిస్తూ వారిలో ఒక్కడిగా కలిసిపోయే స్వభావం ఆయనది. నేడు హార్సిలీహిల్స్ ప్రజలు విస్మయానికి గురై గతంలో ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ విచారం వ్యక్తం చేశారు. బి.కొత్తకోట మండలంలోని ప్రజలు సైతం శరత్‌బాబు మృతిని జీర్ణించుకోలేక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# భూసమస్యలపై ఆధారాలతో విన్నవించండి

### స్పందనాలో ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె. మే 22 ప్రభాతవార్త :



ప్రజానమస్యలతో పాటు, భూసమస్యలకు సంబంధించి ఆధారాలతో కూడిన అర్జీలను విన్నవించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ఆర్డీఓ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపాటి సమస్యను ఆయా మండల స్థాయిలోనే పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యంగా సచివాలయంలో సమస్యలను విన్నవిస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరంచడం జరుగుతుందన్నారు. స్పందనాలో విన్నవించే సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్ళి గడువులోపల పరిష్కరించడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వారందరికి పథకాలు మంజూరుకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందనా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# టిడిపిలో బిసిలకు పెద్దపీఠ

### మాజీ ఎమ్మెల్యే రమేష్

మదనపల్లె. మే 22 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీలో బిసిలకు అన్ని విధాల సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అధ్యక్షతన బిసిల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బిసిల పార్టీ అని చెప్పారు. టిడిపిలో బిసి వర్గానికి చెందిన నాయకులే కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఏ పార్టీలో లేని విధంగా తెలుగుదేశం పార్టీలో బిసిలకు అన్ని విధాల సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం బిసిలందరూ సమిష్టి కృషితో పనిచేయాలన్నారు. నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ భవాని ప్రసాద్, పర్వీన్‌తాజ్, తిమ్మరాయుడు, నీలకంఠ, సిద్దప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.

# స్పందనా సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

### మున్సిపల్ కమీషనర్ ప్రమీల

మదనపల్లె. మే 22 ప్రభాతవార్త :



స్పందనాలో వచ్చిన ప్రజాసమస్యలను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని మున్సిపల్ కమీషనర్ ప్రమీల తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో కమీషనర్ ప్రజల నుంచి వచ్చిన సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు విన్నవించే సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో విచారించి గడువులోపల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, నీటి ఎద్దడి, వీధిదీపాల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇక రోడ్లు, మురికినీటి కాలువలు లాంటి వాటిపై కూడా చర్యలు తీసుకొంటామన్నారు. ప్రతిసోమవారం జరిగే స్పందనా కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఓ పల్లవి, డిఈ శిరీష,ఇన్‌చార్జ్ టౌన్‌ప్లానింగ్‌అధికారి పూర్ణచంద్ర పాల్గొన్నారు.

# రాయితీతో మొక్కజొన్నల విత్తనాలు పంపిణి

రామసముద్రం, మే 22 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని స్థానిక పశువైద్యశాలలో ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం రాయితీతో మొక్కజొన్నల విత్తనాలను పంపిణీ చేశారు. మండలంలోని అన్ని రైతుభరోసాకేంద్రాల్లో జొన్న, మొక్కజొన్నలు పంపిణీ చేయడం జరిగింది. మొక్కజొన్నలు కావాల్సిన రైతులు పట్టాపాసుబుక్కు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో రైతుబరోసా కేంద్రాల్లో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, ఎంపిడిఓ సురేష్‌బాబు, పశువైద్యాధికారి దివ్య, పశువైద్యశాల సిబ్బంది, నాయకులు నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

# పీలేరు తహశీల్దారుగా ధనుంజయులు బాధ్యతలు స్వీకరణ

పీలేరు, మే 22 ప్రభాతవార్తః



మండల తహశీల్దారుగా ధనుంజయులు సోమవారం బాధ్యతలు స్వీకరంచారు. ఇతను బి.కొత్తకోట మండల తహశీల్దారుగా పనిచేస్తూ బదిలీపై పీలేరుకు వచ్చారు. అనంతరం తహశీల్దారు మాట్లాడుతూ మండలంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కషిచేస్తానన్నారు.

# తంబళ్లపల్లె సర్పంచ్‌కు ఎమ్మెల్యే ప్రశంసల జల్లు

తంబళ్లపల్లె, మే 22, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె సర్పంచ్ నీలూ మైనుద్దీన్‌ను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. సోమవారం ఆయన సర్పంచ్ ఇంటికి విందు కార్యక్రమానికి హాజరై తంబళ్లపల్లె పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఓ ముస్లిం మహిళ అందులోనూ విద్యాధికురాలు అయి ఉండి ఉదయం నుంచి సాయంత్రం వరకు మండల కేంద్రంలో కలియ తిరుగుతూ పారిశుద్ధ్య పనులు మెరుగు, తాగునీటి సమస్యలు, విద్య, వైద్యంతో పాటు కార్యాలయాల వద్ద ప్రజలు పడే ఇబ్బందులను అడిగి తెలుసుకుని పరిష్కరించడం ఆమె దినచర్య. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందిస్తూ మండలంలోని ప్రతి పంచాయతీ సర్పంచ్ నీలూఫర్‌ను ఆదర్శంగా తీసుకొని బేషజాలకు పోకుండా సమస్యలను పరిష్కరిస్తే భవిష్యత్తు మనదే అన్నారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు పెద్దిరెడ్డి కుటుంబ అభిమానాలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, మండల కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఎంపీటీసీలు సరోజమ్మ, కరీం తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాస విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోండి



వాల్మీకిపురం, మే 22 ప్రభాతవార్తః

పాడి రైతుల ప్రయోజనాలను దష్టిలో ఉంచుకుని 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని పశు సంవర్ధకశాఖ కార్యాలయం వద్ద ఉప సర్పంచి కేశవరెడ్డితో కలిసి ఆమె రైతులకు 75శాతం రాయితీతో విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్‌లో కిలో మొక్కజొన్నల విత్తనాల ధరకిలో రూ. 68 ఉండగా రైతులకు ప్రభుత్వం రాయితీపై కిలో రూ.17కే అందిస్తున్నారు. వాల్మీకిపురం, గుర్రంకొండ, మండలాలను కలుపుకుని మొక్కజొన్నలు 48.25 క్వింటాళ్లు, జొన్న 3.25 ఉలవలు 6.6, సజ్జలు 1.5 క్వింటాళ్లు రావడం జరిగిందన్నారు. పశుగ్రాస విత్తనాలన్నీ రైతులకు రాయితీపై పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

# వలంటీర్లకు వందనం కార్యక్రమం



పీలేరు, మే 22 ప్రభాతవార్తః

మండలంలో ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిలా నిలబడి సేవాభావంతో లంచాలు లేకుండా, వివక్షతకు తావులేకుండా సేవలందిస్తున్న గ్రామ, వార్డు వలంటీర్లును ప్రోత్సహిస్తూ వరుసగా మూడవ ఏడాది వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని రాష్ట్ర సీఎం జగన్‌హోహన్‌రెడ్డి విజయవాడలో ప్రారంభించే కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డునందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మన జాతి పిత మహాత్మాగాంధీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం సాధన దిశగా మన ప్రియతమ నేత సీఎం జగన్‌మోమన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను నెలకొల్పి ప్రజలకు సేవ చేసే సదవకాశాన్ని ఎంతోమంది యువతకు కల్పించారు. ఈసచివాలయ వ్యవస్థలో కీలకపాత్ర ఎవరిది అంటే ప్రజల దగ్గర నుంచి పాలకుల వరకు అధికారుల నుంచి అధిష్టానంకు మద్య వారధులుగా ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజల గడపకు నేరుగా చేరవేస్తున్నారు. అదే విధంగా ప్రజల సమస్యలను అధికార యంత్రాంగానికి చేరవేస్తున్నారు. గతంలో పెన్షన్ కష్టాలు అందరికి తెలుసు కానీ ఇప్పుడు సూర్యుడు రాక ముందే మన గ్రామ వలంటీర్లు అవ్వ తాతలకు పెన్షన్లు ఇంటివద్దకే అందిస్తున్నారు. గతంలో కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కిరాణి సరుకులు, మందులు, కరోనా కిట్సు అందించి సేవలుచేసిన సేవలు ఎప్పటికిక మరువలేనిదన్నారు. ఈసందర్భంగా గుర్తు చేస్తూ అవార్డులు పొందిన వలంటీర్లుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నిమ్మనపల్లె, మే 22 ప్రభాతవార్త:



మండలంలోని తవళంక్రాస్‌లో సోమవారం మద్యాహ్నం చిన్నపరెడ్డి అనే వ్యక్తి నాటుసారా విక్రయిస్తుండగా తమ సిబ్బంది సాయంతో ముద్దాయిని అదుపులోకి తీసుకొనికోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. ఇతనుతో పాటు ఐదులీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకొన్నామన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

నిమ్మనపల్లె, మే 22 ప్రభాతవార్త :




రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకొంటున్నట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా గత నాలుగు రోజులుగా రోడ్లు వెడల్పుతో పాటుగా ప్రతి కూడలిలో ప్రమాద సూచికబోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు లైసెన్స్‌పాటు, ఆర్సీ తదితర పత్రాలను కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ద్విచక్రవాహనంలో ఒక్కరు, లేదా ఇద్దరు మాత్రమే ప్రయాణించాలన్నారు. ప్రతి వాహనదారునికి తప్పనిసరిగా రికార్డులు ఉండాలని లేనిపక్షంలో జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

# వాల్మీకిపురం సీఐగా కృష్ణయ్య

వాల్మీకిపురం, మే 22 ప్రభాతవార్తః



వాల్మీకిపురం సర్కిల్ సీఐగా కష్ణయ్య సోమవారం బాద్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న సురేష్ రాయచోటి వీఆర్‌కు వెళ్లడం తో ఆయన స్థానంలో రాయచోటి వీఆర్ నుంచి కష్ణయ్య బదిలీపై వాల్మీకిపురంకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ కష్ణయ్య మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం తాను శక్తివంచన లేకుండా కషిచేస్తానన్నారు.

# బీసీల అభివద్ధి తెదేపాతోనే సాధ్యం

### రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామమూర్తి

పీలేరు, మే 22 ప్రభాతవార్తః



రాజంపేట పార్లమెంటు పరిధిలో తెదేపా బీసీల సర్వసభ్య సమావేశం మదనపల్లె చౌడేశ్వరిదేవి ఆలయం దగ్గర తెదేపా కార్యాలయంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీలేరు నుంచి రాష్ట్ర బీసీ నాయకులు పురం రామమూర్తి హాజరై మాట్లాడుతూ బీసీ నాయకులు మొదట తెదేపా వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావుగారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో బీసీలపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని అన్ని రంగాల్లో బీసీలకు ప్రభుత్వం మొండిచేయి చూపిస్తుందన్నారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు కేబినేట్‌లో అవకాశం కల్పించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుదే అన్నారు. రాష్ట్రంలో బీసీలచూపు తెదేపా వైపు ఉందని బీసీల అభివద్ధి తెదేపా తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ బీసీ నాయకులు వసంతలరాజు, సాపలసూరి, గాండ్ల విజయ్‌కుమార్, అప్పస్వామి, ఖాదర్, మునిరెడ్డి, కలికిరి, వాల్మీకిపురం బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 26న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, మే 22, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో గంగయ్య యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో తెలిపారు.

# నేటి నుంచి సిహెచ్‌ఓలకు శిక్షణ

### డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్

మదనపల్లెక్రైం, మే 22 ప్రభాతవార్త :



మదనపల్లెలో నేటినుంచి సమాజ ఆరోగ్య అధికారులు (సిహెచ్‌ఓ, ఎంఎల్‌హెచ్‌పి) లకు వృతి నైపుణ్యాలపై ఒక్కో బ్యాచ్‌కు ఆరురోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్ తెలిపారు. ఒక్కో బ్యాచ్‌లో 40మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మొత్తం 354మంది, రెండునెలల పాటు మొత్తం 9బ్యాచ్‌లకు జిల్లా ఆసుపత్రిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వృతి నైపుణ్యాలను కాలిగన గాయాలు, రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స, ఎమర్జెన్సీ మెడికల్ కేర్, గాయాలకు కట్లు కట్టడం, కుట్టువేయడం, ఇంజెక్షన్‌లు వేయడం, ఐవిఫ్లూయిడ్స్ ఎక్కించడం ప్రాథమిక చికిత్స, పాముకాటు, కుక్కకాటులకుచికిత్స ఇతర నర్సింగ్ సేవలలో తర్ఫీదు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పద్మాంజలి, డాక్టర్ రామ్మూర్తినాయక్, డాక్టర్ ఆంజినేయులు, జిల్లా ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ శేషగిరిబాబు, మహమ్మద్‌రఫి, పారామెడికల్ అధికారులు వేణుగోపాల్, శంభూప్రసాద్, టిబి పర్యవేక్షకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేసవి శిక్షణ శిబిరం



కమలాపురం, మే 22, ప్రభాతవార్త:

కమలాపురం గ్రంథాలయంలో సోమవారం వేసవి శిక్షణ శిబిరానికి 22 మంది విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందుతున్నారని గ్రంథాలయ అధికారి నాగాంజలి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో చిన్నారులు బయట తిరగకుండా ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు పలు ఆటలైన క్యారం, లూడో, చెస్ తదితర ఆటలు ఆడించడం జరిగిందన్నారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# డిమాండ్లు తీర్చాలంటూ ప్రభుత్వ ఉద్యోగుల రిలేదీక్ష

ప్రొద్దుటూరు అర్బన్,మే 22 ప్రభాతవార్త;



ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తీర్చాలంటూ స్థానిక తాలూకా ఆఫీస్ నందు ప్రభుత్వ ఉద్యోగులు సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ కనీసం నెల నెల ఇచ్చే జీతాలను సైతం ఇవ్వకుండా జాప్యం చేస్తూ దాచుకున్న జిపిఎఫ్ వంటి నిధులను సైతం వాడుకోనివ్వకుండా సరెండర్ లీవ్ల వంటి అనేక ఉద్యోగ రాయితీలను సాంక్షన్ చేయకుండా ఇబ్బంది పెట్టడం వల్లనే ఉద్యమమే శరణ్యంగా భావించి దశలవారీ ఆందోళనలు నిర్వహించి మే 22 నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు కొనసాగించాలని అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే నిరవధిక సమ్మెకు ఉపక్రమించాలని ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు నిర్ణయించుకున్నామన్నారు. ఈ దీక్షలో కడప జిల్లా ఏపీజీఈఏ అధ్యక్షులు రమేష్ కుమార్, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సహాధ్యక్షులు రాజారత్నం, రాష్ట్ర సిపిఎస్ రద్దు సమితి అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రొద్దుటూరు తాలూకా ఏపీజీఈఏ అధ్యక్షులు డాక్టర్ హనీఫ్ బాబా, కార్యదర్శి ప్రభాకర్, కమలాపురం తాలూకా అధ్యక్షులు రామచంద్ర, గౌరవ అధ్యక్షులు మనీష్ కుమార్, బద్వేల్ తాలూకా అధ్యక్షులు హుస్సేనయ్య, కార్యదర్శి పుష్పరాజు, పొద్దుటూరు తాలూకా పెన్షనర్ సంఘం అధ్యక్షుడు చెన్నారెడ్డి మరియు అన్ని తాలూకాల కార్యవర్గ సభ్యులు ఉద్యోగస్తులు 500 మంది పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరిస్తున్న డిఆర్ఓ గంగాధర్‌గౌడ్

# నేటి నుండి వేరుశెనగ కాయల పంపిణీ

కొండాపురం, మే 21, ప్రభాతవార్త ః

కొండాపురం మండలంలో మంగళవారం నుండి వేరుశెనగ కాయలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్‌కు సీజన్‌కు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో మంగళవారం ఉదయం నుండి వేరుశెనగ కాయలు పంపిణీ చేస్తామన్నారు. 40శాతం సబ్సిడీతో వేరుశెనగ కాయలు ఇస్తున్నట్లు తెలిపారు. అర ఎకరాకు ఒక బ్యాగు, ఒక ఎకరంలోపు రెండు బ్యాగులు, ఒక ఎకరాపైన ఉన్న వారికి మూడు బ్యాగులు ఇవ్వనున్నట్లు తెలిపారు. బస్తా వేరుశెనగ కాయల ధర రూ.2790 కాగా 40శాతం సబ్సిడీతో రూ.1116 పోగా రైతు రూ.167లు చెల్లించాలని తెలిపారు. రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం ఎవరిదైతే వారే రావాలన్నారు.

# యోగేష్ బాబుకు ఆచార్య నాగార్జున యూనివర్శిటీ పీహెచ్‌డీ పట్టా

పీలేరు, మే 22 ప్రభాతవార్తః



ఏఎన్ఎమ్ జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ డిపార్టుమెంటులో ఎన్ఆర్ఐ స్కాలర్‌గా చేరిన యోగేష్‌బాబు, అనిత పర్యవేక్షణలో ఫోటోగ్రాఫిక్ కవరేజీ డ్యూరింగ్ ది 2019 ఎలక్షన్స్ ఏ స్టడీ ఆఫ్ రీజినల్ తెలుగు న్యూస్ పేపర్సు మీద సమర్పించిన థీసిస్‌కు గాను పీహెచ్‌డీ ప్రకటించిటనట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ పి.కిరణ్మయి తెలిపారు. ప్రస్తుతం యోగేష్‌బాబు సీబీయస్‌యస్ ఆడికూ ఏరిత్రియ దేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పీహెచ్‌డీ పట్టా సాధించిన తమ ఎన్ఆర్ఐ స్కాలర్ టి.యోగేష్‌బాబును ఇంటర్నేషనల్ సెల్ డైరెక్టం, ప్రొఫెసర్ చెన్నరెడ్డి అభినందించారు. ఈసందర్భంగా పలువురు అధ్యాపకులు రీసెర్చు స్కాలర్స్ యోగేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# తహసీల్దారుకు ఫిర్యాదు చేసిన దివ్యాంగుల ఐక్యవేదిక నాయకులు



కడప వైద్యవిభాగం, మే 22, ప్రభాతవార్త:

సి.కె.దిన్నె మండలం చర్లోపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 1221లో సుమారు 250 మందికి పైగా వికలాంగులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీలో అవకతవకలు జరిగాయని, ఒక్కో ప్లాట్‌ను రూ.లక్షన్నరకు విక్రయాలు జరుగుతున్నాయని ఏపీ దివ్యాంగుల ఐక్యవేదిక నాయకులు కె.చంద్రశేఖర్, రామరాజు, నాగేశ్వరరెడ్డి, జ్యోతీశ్వర బాబు, స్థానిక వికలాంగులు సి.కె,దిన్నె తహసీల్దారుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన అక్రమాలను తొలగించి ఆక్రమణకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని లేనిపక్షంలో జూన్ 2వ తేదీ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక నిరసనలు చేపడతామని తహసీల్దారుకు వినతిపత్రంలో పేర్కొనడం జరిగిందన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కార్పొరేషన్ అధికారులు

### – టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, మే 22, ప్రభాతవార్త:



కడప నగరంలోని మాసాపేటలో కాలువల పేరుతో ఒక నెల ముందు గుంతలు తవ్వి వదిలేశారని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంతంలో కొన్ని వందల వాహనాలు, ప్రజలు, స్కూలు పిల్లలు కూడా తిరుగుతుంటారని ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో భయాందోళనకు గురవుతున్నారన్నారు. కడప కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఏ ప్రాణ నష్టం జరుగుతుందోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మొన్న విజయవాడలో మురికి కాలువలో పడి బాలుడు మృతి చెందిన విషయం అధికారులు మరిచారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ కూడా దీనిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ గుంతలు పూడ్చాలని కోరారు.

# సమస్యల పరిస్కారమే స్పందన ప్రధాన లక్ష్యం

### తాహశీల్దారు దామేదర్‌రెడ్డి



గోపవరం,మే 22 ప్రభాతవార్త;

సమస్యల పరిస్కారమే స్పందన ప్రధాన లక్ష్యం అని తాహశీల్దారు దామేదర్‌రెడ్డి అన్నారు.మండలంలోని రాచాయిపేట సచివాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల అధికారుల పనితీరు పట్ల హర్షాన్ని వ్యక్తం చేసారు.ప్రదానంగా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలన్నారు.అంతే కాకుండా అధికారులు సహకరించినపుడే అభివృద్ధి సాద్యం అవుతుందన్నారు.ప్రజలనుంచి పలు రకాలైన సమస్యలతో కూడిన వినతి పత్రాలను స్వీకరించామన్నారు.ఏఓ అరవింద నాయక్ మట్లాడుతూ వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందేందుకు రైతులు ప్రణాళికలను తయారు చేసుకోవాలన్నారు.ఈఓపిఆర్‌డి హాసీనా మాట్లాడుతూ మంచినీటి సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు వహించామన్నారు.మండల హెల్త్ ఆఫీసర్ శివరామిరెడ్డి పలు ఆరోగ్య విషయాలను ప్రజలకు వివరించారు.విద్యుత్ శాఖాదికారి చిన్నయ్య,పిఆర్ఏఈ చిట్టిబాబు, కార్యదర్శి నిఖిత,ఏపిఎం శివప్రసాద్,ఎపిఓ,విజయమ్మ,డిడిఓ వెంకటసుబ్బయ్య, ఆర్‌డబ్లి ఏఈ రవితేజా,ఆర్ఐ అమర్‌నాద్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నిరసన ర్యాలీ

కడప వైద్యవిభాగం, మే 22, ప్రభాతవార్త:

రాష్ట్రంలో పెరిగిన కరెంటు కోతలు మరియు విద్యుత్తు ఛార్జీల పెంపునకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిందని తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు తెలిపారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు కడప నగరం అప్సరా థియేటర్ వద్ద ఉన్న 133 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద నిరసన చేస్తున్నట్లు తెలిపారు. కావునా తెదేపా రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం పార్టీ నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, వార్డు ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరు కావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం



**వేంపల్లె, మే 22, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచితస్థానం, గుర్తింపు లభిస్తాయని ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం తులసిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి తులసిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఏపీకి బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ అందుతుందన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతోందన్న వార్తలపై తులసిరెడ్డి మాట్లాడుతూ ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరదలచుకుంటే హృదయపూర్వకంగా ఆహ్వానిస్తామని తులసిరెడ్డి అన్నారు.

## దోబీఘాట్‌కు ట్రాన్స్‌ఫారం తొలగించడం దారుణం

**వేంపల్లె, మే 22, ప్రభాతవార్త :**

రజకుల కోసం వేంపల్లె పాపఘ్నినదిలో ఏర్పాటు చేసిన దోబీఘాట్‌కు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను పంచాయతీ, విద్యుత్ అధికారులు కలిసి తొలగించడం దారుణమని ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, మాజీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబులు అన్నారు. దోబీఘాట్‌కు చెందిన ట్రాన్స్‌ఫారంను తొలగించడంతో సోమవారం పాపఘ్నినదిలో దోబీఘాట్‌ను తెలుగు యువత మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో రజకులు నిరసన వ్యక్తం చేశారు. దోబీఘాట్ ఉపయోగంలో లేదనే కారణంతో ఇక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను తొలగించి పంచాయతీకి చెందిన నీటి సరఫరాకు బిగించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇక్కడ దాదాపు 150మంది రజకులు బట్టలను ఉతకడం జరుగుతోందన్నారు. తొలగించిన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను వెంటనే బిగించాలని డిమాండ్ చేశారు. రజకులు బ్రతుకు దెరువుపై రాజకీయం ఏయడం సబబు కాదన్నారు. తొలగించిన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను బిగించకపోతే పంచాయతీ ఆఫీసు వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## మైనార్టి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరుకు సన్మానం



**వేంపల్లె, మే 22, ప్రభాతవార్త :**

స్టేట్ మైనార్టి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు షేక్ అబ్దుల్ ముజీబ్‌ను వేంపల్లె మైనార్టి సోదరులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఆయన వేంపల్లె మీదుగా ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్‌ను సందర్శించడానికి వెళ్తున్న మార్గమధ్యంలో వేంపల్లె మైనార్టి సోదరులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా పేల్చి, శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీ, గౌస్‌పీర్, ఫిరోజ్, అమీర్‌బాషా, ఇస్మాయిల్, ఆసిఫ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**లక్కిరెడ్డిపల్లె, మే 22, ప్రభాతవార్త:**

ఆదివారం కురిసిన వర్షాలకు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కస్తూరిరాజుగారిపల్లి, దప్పేపల్లి గ్రామాల్లో తీవ్రంగా మామిడి రైతులు నష్టపోయారని వీరిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గాలి, వాన బీభత్సంతో మామిడి చెట్లు, విద్యుత్తు తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు కుప్పకూలి తీవ్ర నష్టం జరిగింది. కోడూరు, రాజంపేట, రాయచోటి, తుమ్మలపల్లి, మదనపల్లి, పీలేరు ఆరు నియోజకవర్గాల్లో కూడా ఇదే గాలి, వానతో తీవ్ర నష్టం వాటిల్లిందని దీనికి సంబంధించిన అగ్రికల్చర్, ఆర్టికల్చర్, రెవెన్యూ అధికారులు పర్యటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రఘునాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగిరెడ్డిశ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25న జగనన్న ఆణిముత్యాల అవార్డులు ప్రధానం

**– ఎంఈవో నాగయ్య**

**బద్వేలు అర్బన్, మే 22 ప్రభాతవార్త :**



10వ తరగతి మరియు ఇంటర్మీడియేట్‌లో నియోజకవర్గ స్థాయిలో 1,2,3 ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతి మరియు మెమెంటోలను ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగుతుందని మండల విద్యా శాఖ అధికారి లంకమల్ల నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వార్త విలేకరితో ఎంఈవో నాగయ్య మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన 10వ తరగతి మరియు ఇంటర్మీడియేట్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి 1,2,3 ర్యాంకులు సాధించిన నియోజకవర్గ స్థాయిలోని విద్యార్థులకు విద్యా శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 25వ తారీఖు బుధవారం నెల్లూరు రోడ్‌లోని రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, ఆర్డీవో ఆకుల వెంకట రమణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి, నాగార్జున రెడ్డి, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ వంకెల పోలిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌లు గోపాలస్వామి, రాచపూడి సాయికృష్ణ, స్టేట్ డైరెక్టర్లు గుర్రంపాటి సుందరరామి రెడ్డి, అల్లా బకాష్, ఏపిఐఐసి స్టేట్ డైరెక్టర్ గోవవరం ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్తా లక్ష్మీదేవి, వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, ఎంపిపి బిజివేముల రమణమ్మతో పాటు నియోజకవర్గ స్థాయిలో జడ్పీటీసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, మెమెంటోలను అందజేయడం జరుగుతుందని, కావున జరగబోవు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## దశాబ్దాలుగా భూమి సాగు చేసుకొంటున్నాం

**అసైన్‌మెంట్‌లో మాకు న్యాయం చేయండి**

**రాజంపేట అర్బన్, మే 22 ప్రభాతవార్త 2**



దశాబ్దాలుగా తమ కుటుంబం భూముల్లో పంటలు సాగు చేస్తున్నామని, త్వరలో జరిగే అసైన్‌మెంట్ కమిటీలో తమకు న్యాయం చేయాలని కొల్లావారి పల్లెకు చెందిన కె.మణెయ్య, ధర్మయ్య, యానాదయ్యలు సోమవారం స్పందన కార్యక్రమంలో తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. శేషమాంబపురం రెవెన్యూ పొలంలో సర్వేనంబరు 20/2లో పంటలు సాగు చేస్తున్నామని, నేడు కూడా అరటి పంట వేసి ఉన్నామని రైతులు తహశిల్దారుకు వివరించారు. గత కొన్నేళ్లుగా సాగు చేస్తున్న భూములను కొందరు కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, తహశిల్దారు దృష్టికి తీసుకెళ్లారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## మున్సిపల్ వైస్ చైర్మెన్ గోపాలస్వామి సేవలు అభినందనీయం

**– యాదవ సంఘం అధ్యక్షులు బర్రి రాజా యాదవ్**



**బద్వేలు అర్బన్, మే 22 ప్రభాతవార్త :**

కరోనా మహమ్మారి సమయంలో సైతం పేద ప్రజలకు కష్టాల్లో ఉన్న వారికి చేయూతనివ్వడంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి సేవలు అభినందనీయమని యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, రమణా రెడ్డి, లక్ష్మీరెడ్డి, సంటెయ్య యాదవ్, వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షులు చాటకొండు వెంకట సుబ్బయ్య అన్నారు. సోమవారం మైదుకూరు రోడ్‌లోని మంచినీటి చలివేంద్రం వద్ద మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి సహకారంతో పలువురు ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో కరోనా మహమ్మారి సమయంలో గత రెండు దఫాలుగా లాక్‌డౌన్ సమయంలో పనులు లేక ఇంటి వద్దనే ఉంటూ తినడానికి కూడా కష్టతరంగా ఉన్నటువంటి అనేక కుటుంబాలకు గోపాలస్వామి సహృదయంతో ముందుకొచ్చి చేయూతనివ్వడం జరిగింది. అలాగే రోడ్డు ప్రమాదాలలో అంగవైకల్యం, మృతిచెందిన వారి కుటుంబాలకు కూడా వారి వంతు సహాయ సహకారాలు అందిస్తూ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రం ఆర్వో ప్లాంటుకు చేయూతనిస్తూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమానికి వారు ముందుకొచ్చి సహకరించడం సంతోషకరం అన్నారు. రాబోవు రోజులలో కూడా పేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంతో గోపాలస్వామి మరెన్నో సేవలందించాలని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, ట్రెజరర్ పెసల సుధాకర్, చెక్కా అనీల్, ఉరిమి నాగేంద్ర, నేలపాటి బాబు, కనమర్లపూటి నాగేంద్ర, మున్సిపల్ సిబ్బంది సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## శివుని స్పటిక లింగానికి ఘనంగా పాలాభిషేకం

**పలువురు భక్తులకు అన్న ప్రసాదం**



**బద్వేలు అర్బన్, మే 22 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్ శ్రీకృష్ణ దేవరాయ నగర్ సమీపంలో వెలసిన శ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వేద పండితులు సత్యనారాయణ శర్మ, రమేష్ శర్మల ఆధ్వర్యంలో శివుని స్పటిక లింగానికి వైభవంగా వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకంతో పాటు పలు రకాల విశేష పూజలను నిర్వహించారు. స్వామివారిని తెల్లవారుజాము నుండే పట్టణంలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి దర్శించుకొని స్వామివారికి కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకోవడం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు కీ॥శే॥ నల్లం బాలకృష్ణ వర్ధంతి సందర్భంగా వారి భార్య నల్లం అర్చన కుటుంబ సభ్యులు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారికి ఆలయ కమిటీ ఛైర్మెన్ రామనబోయిన మురళి తల్లిదండ్రులు పుల్లయ్య, కృష్ణమ్మ మరియు కమిటీ సభ్యులు దుద్దుకూరు సోని, ఆవులేటి వెంకట సుబ్బయ్య, ఆవుల వెంకట రమణ, బసవి ఆదెయ్య, సానె వెంకటేశ్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు వారికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు.

## అన్నమయ్య వరద బాధితుల కోసం అవసరమైతే నిరాహార దీక్షలు

**జనసేన నేత అతికారి దినేష్**

**రాజంపేట అర్బన్, మే 22 ప్రభాతవార్త**



ఒకటిన్నర సంవత్సరం క్రితం భారీ వర్షాలు, అన్నమయ్య ప్రాజెక్టుకు పోటెత్తిన వరదతో సర్వస్వం కోల్పోయి జలసమాధి అయిన కుటుంబాల పక్షాన అవసరమైతే నిరాహార దీక్షలు చేసేందుకు కూడా వెనుకాడమని జనసేన నేత అతికారి దినేష్ స్పష్టం చేశారు. సోమవారం వరదప్రాంతమైన పులపత్తూరు గ్రామంలో దినేష్ పర్యటించారు. జనసేనాని పవన్‌కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా అన్నమయ్య వరద బాధిత సమస్యలపై జగన్ సర్కార్‌ను ఎండగట్టడంతో అధికార యంత్రాంగంలో చలనం వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పులపత్తూరు గ్రామాన్ని సందర్శించారని, అధికారులకు వరదబాధితుల సమస్యలు పరిష్కరించేందుకు లక్ష్యాలను నిర్ధేశించారని వాటిని నెరవేర్చకపోతే వెంటనే వరద బాధిత గ్రామాల్లోనే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. వరద బాధితులకు పార్టీ తరపున పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామన్నారు. వారికి న్యాయం జరిగేంతవరకు ఆందోళన విరమించే సమస్యే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాసులు, కొట్టే రాజేష్, బి.ఓబుళయ్య, హిదాయత్, మస్తాన్, ఎం.నాగరాజు, గుగ్గుళ్ల నాగార్జున, రవి, జనసేన మహిళలు పాల్గొన్నారు.

## ఎత్తపుకాలనీ మలుపులో ఆదమరిస్తే అంతే సంగతులు

**– గుంతల పక్కనే భారీ మురికి కాలువలు**

**– రాత్రివేళల్లో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు**



**జమ్మలమడుగు, మే 22, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణంలోని 12వ వార్డు పరిధిలోని ఎత్తపువారికాలనీలో మూడు రహదారులు కలిసే కూడలిలో భారీ డ్రైనేజీ కాలువపై రెండు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలు రోడ్డుకు నడి మధ్యలో ఉండడంతో స్కూటరిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారు. గత నెల రోజులుగా రోడ్డుకు మధ్యలో రెండు గుంతలు ఉండగా ప్రయాణికులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి నుంచి ముద్దనూరు మెయిన్ రోడ్డుకు వెళ్లే మార్గం. ఎత్తపువారికాలనీలోకి వెళ్లే మార్గం అలాగే ప్రొద్దుటూరు రోడ్డుకు వెళ్లే మార్గం కలుస్తాయి. దీంతో ఈ మూడురోడ్ల కూడలిలో నిత్యం వాహనదారులు, పాదాచారులు వెళ్తుంటారు. గత నెల రోజుల నుంచి భారీ డ్రైనేజీ కాలువపై రాళ్ళు పగిలిపోయి మలుపులో రెండు గుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారిలో మున్సిపల్ అధికారులు, శానిటరీ సిబ్బంది ప్రతి రోజూ వెళ్తున్నారు కానీ ఈ డ్రైనేజీ కాలువపై కూడలిలో పడ్డ గుంతలను ఏ అధికారి పట్టించుకోకపోవడంతో రాత్రి సమయాల్లో గుంతలపై నుంచి వెళ్లడానికి ఈ కూడలిలో కనీసం వీధి లైట్లు కూడా లేకపోవడంతో స్కూటరిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతే కాకుండా పక్కనే ఉన్న డ్రైనేజీ కాలువలో గత కొన్ని నెలల నుంచి పూడిక అధికంగా పేరుకుపోయి చెత్తా చెదారాలతో కాలువలో మురుగునీరు అధికంగా ఉందని, మలుపులోని గుంతల వల్ల స్కూటరిస్టులు పక్కనే ఉన్న భారీ డ్రైనేజీ కాలువలో పడే ప్రమాదం ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ కూడలిలో ఉన్న డ్రైనేజీ కాలువపై పడిన గుంతలను పూడ్చివేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

**చిట్వేలి, మే 22 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా పేదల సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం స్థానిక ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాతచిట్వేలి(రాజుపాలెం)లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు ఇంటింటికి వెళుతూ అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం నిమిత్తం అధికారులకు పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలిస్తూ ప్రజల ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు ఎల్వి మోహన్‌రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, ఎంపిపి చంద్ర, ఎంపిటిసిలు ఈశ్వరమ్మ, శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి, నరసింహులు, హజరత్‌రెడ్డి, నవీన్, సుబ్రమణ్యం, తహశిల్దారు మురళీకృష్ణ, ఎంపిడిఒ మోహన్, వాలంటీర్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు ఏర్పాటు

**నందలూరు, మే 22 ప్రభాతవార్త**



నందలూరు మండలం నందలూరు గ్రామ పంచాయతి పరిధిలోని జగనన్న కాలనీ కొరకు సుమారు 10 ఎకరాల స్థలాన్ని శాసనభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి సహకారంతో ప్రభుత్వం కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని సదుద్దేశ్యంతో లేఅవుట్‌ను దుర్గాపురం దగ్గర స్థలాన్ని కేటాయించడం జరిగింది. లేఔట్ ఫార్మేషన్‌కు జంగల్ క్లియరెన్స్, రోడ్ ఫార్మేషన్, సుమారు 400 ఇళ్లకు ప్లాటింగ్ సన్నాహాలు చేసి సోమవారం భూమి పూజతో కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన తహశిల్దారు వైఎస్ సత్యా, ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, హౌసింగ్ ఎఇ పెంచలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, విఆర్ఒ రాజు, సర్వేయర్ వెంకటేష్, మండల కోఆప్షన్‌సభ్యులు కలీంఖాన్, బిసి నాయకులు తుమ్మల శ్రీధర్‌గౌడ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూలిన సాహితీ బురుజు

**రాజంపేట అర్బన్, మే 22 ప్రభాతవార్త**



రాయలసీమలో ఓ సాహితీ వేత్త దివికేగారు. ఊర్లకు పేర్లు పెట్టారు. ఆ పేర్లు ఎలా వచ్చాయో చెప్పారు. చిన్న కథలతో పెద్ద అర్థాన్నే చెప్పేవారు. పల్లె జీవనంపై తనదైనశైలిలో కథలకు ప్రాణం పోశారు. అభ్యుదయవాదిగా సాహితీ విమర్శకుల్లో ఆదర్శంగా నిలిచారు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఎన్నో అవార్డులు ఆయన అందుకొన్నారు. ఆయన రచించిన ఓ కథలోని పేరులోనే బురుజు ఉంది. ఈ బురుజే నేడు కూలింది. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ కేతు విశ్వనాథ్‌రెడ్డి సోమవారం గుండెపోటుతో కన్నుమూసి సాహితీ లోకాన్ని నివ్వెరపరిచారు. సాహితిలోకానికి తీరనిలోటు చేశారు. ఓ సాహితి మేరు పర్వతంగా డాక్టర్ కేతు విశ్వనాథ్‌రెడ్డి అంటే అతిశయోక్తి కాదు. కడప జిల్లా యర్రగుంట్ల మండలం చిలమకూరు సమీపంలోని రంగసాయిపురంలో 1939 జులై 10న జన్మించారు. ఆయన ప్రసిద్ధి కథ పేరే కూలీల బురుజు ఎందరో యువ రచయితలకు ఆయన మార్గదర్శకులు. నాలుగు రోజుల కిందట మైదుకూరుకు చెందిన యువ సాహితివేత్త తవ్వా ఓబుల్‌రెడ్డి రచించిన 'కడుపాత్రం' కథా సంపుటిని ఆవిష్కరించారు. డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి తన గురువులాంటివారని, రాష్ట్రంలోనే ఒక ప్రముఖ సాహితివేత్తగా తెలుగు కథా సాహితి జగత్తులో ఒక శిఖరం నేలకొరిగిందని తవ్వా ఓబుల్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. కడప జిల్లాలోని ఊర్ల పేర్ల పూర్వాపరాలపై నిశిత అధ్యయనంతో పిహెచ్‌డి పట్టా అందుకొన్నారు. కడప కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా ఆయన తన ఉద్యోగ జీవితాన్ని కడప కళాశాలలో శ్రీకారం చుట్టారు. కథా సంపుటాలు లెక్కలేనన్ని వెలువరించారు. పలు కథల సంపుటాలకు సంపాదకులుగా వ్యవహరించారు. సామాజిక, సాంస్కృతిక సవాళ్లపై ప్రతిస్పందనే సృజనాత్మకథగా భావించే కేతు విశ్వనాథ్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు, భారతీయ భాష పరిషత్ అవార్డుతో సహా తుమ్మల వెంకటరామయ్య గోల్డ్‌మెడల్‌ను విశాల సాహితి అవార్డు, రావిశాస్త్రి అవార్డు, ఉత్తమ టీచర్ అవార్డు, శ్రీపద్మావతి మహిళా యూనివర్శిటి, శ్రీవెంకటేశ్వర యూనివర్శిటి నుంచి ఎన్నో అవార్డులను, కథా పురస్కారాలను ఆయన అందుకొన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి డైరెక్టర్‌గా పదవివిరమణ చేశారు. విశ్వనాథ్‌రెడ్డి హిందీ, బెంగాలి, కన్నడ, మలయాలం, ఇంగ్లీషు, రష్యన్ కథలను తజుమా చేసిన ఉత్తమ సాహితివేత్త డాక్టర్ కేతు మృతి తెలుగు సాహితి రంగానికి ఎంతో లోటు అని పలువురు సాహితివేత్తలు, కవులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు.

## అన్నదానం పుణ్యకార్యం

**రాజంపేట అర్బన్, మే 22 ప్రభాతవార్త**



ఆకలితో అలమటించే పేదలకు తమ శక్తి మేరకు పట్టెడన్నం ఎవరు పెట్టినా అంతకుమించిన పుణ్యకార్యం మరొకటి లేదని లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం తన తల్లి లక్షుమ్మ 4వ వర్ధంతిని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పాతబస్టాండులో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయడంలో లయన్స్‌క్లబ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యంరాజు, రీజనల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా, మాజీ రీజనల్ ఛైర్మన్‌లు మద్దిపట్ల రామకృష్ణమనాయుడు, పిడికిటి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు ఎల్ఐసి వెంకటసుబ్బయ్యనాయుడు, పెనిగిలపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చలవముడి శంకర్‌ను పరామర్శించిన ఆర్.శ్రీనివాసరెడ్డి

**కడప వైద్యవిభాగం, మే 22, ప్రభాతవార్త:**



తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు సోమవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ తండ్రి తెదేపా సీనియర్ నాయకులు చవలముడి శంకర్‌ను మాసాపేటలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఎల్లప్పుడు నా సహకారంతో పాటు తెదేపా సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జిలానీ బాషా, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివారెడ్డి, 44వ డివిజన్ ఇన్‌ఛార్జి ఖాజాపీర్, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఫార్మన్‌అహమ్మద్‌ఖాన్

**– ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం**

**రాయచోటి, మే 22 ప్రభాతవార్త**



ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ తెలిపారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ గా ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌గా ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాకు జేసీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ కు, జిల్లా ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అప్పజెప్పిన విధులు, బాధ్యతలను వంద శాతం పూర్తి చేసేలా పనిచేస్తూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ, రీ సర్వే పనులు, భూ సమస్యలు, పౌర సరఫరాలు, భూసేకరణ మొదలైన ప్రధాన అంశాలతో పాటు.. అన్ని శాఖలను పటిష్టం చేస్తూ వాటి ఫలాలను లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, పిటిషనర్లు తమ సమస్యలు తెలుపుకోవచ్చన్నారు. అంతకుముందు నూతన జేసీకి డీఆర్ ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరిండెంట్ శ్రావణి, కలెక్టరేట్ విభాగాల అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## కడప-బెంగుళూరు రైల్వేలైన్ సాధన కోసం జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

**రాయచోటి టౌన్, మే 22 ప్రభాతవార్త**



కడప -బెంగుళూరు రైల్వే లైన్ సాధనకోసం మే 29వ తేదీన లక్కిరెడ్డిపల్లి నుండి రాయచోటి వరకు జరిగే మహా పాదయాత్ర లో రాయచోటి నియోజకవర్గ ప్రజలు ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ పి.ఎల్ నర్సింహులు, సహాయ కార్యదర్శి మహేష్, రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కారణంగా కడప - బెంగళూరు రైల్వే లైన్ జిల్లా ప్రజల కోరిక కల గానే మిగిలిపోతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫిఫ్టీ ఫిఫ్టీ మ్యాచింగ్ గ్రాంట్లతో రైల్వే లైన్ పనులు పూర్తి చేయాల్సి ఉండగా ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా రైల్వే లైన్ పనులకు గ్రహణం పట్టిందన్నారు. 2006లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 50శాతం రైల్వే లైన్ పనులు ఖర్చు భరిస్తామని ముందుకు రావడంతో పనులు ప్రారంభం అయ్యాయని, రాజశేఖరరెడ్డి మరణానంతరం రైల్వే లైన్ పనులు పడకేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయలేదనే పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కడప - బెంగళూరు రైల్వే లైన్ పనులను నిలిపివేసిందన్నారు.రైల్వే లైన్ పనులు పూర్తి చేసి ప్రజలకు రవాణా అవసరాలు తీర్చాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్ర ను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు దేశ భక్తి గేయాలు

**ఒంటిమిట్ట మే 22 ప్రభాతవార్త:**



గ్రందాలయంలో విద్యా ర్యర్దులకు దేశ భక్తి గేయాలు వినిపించారు. సోమవారం ఒంటిమిట్టలోని గ్రందాలయంలో సమ్మర్ క్యా ంపులోబాగంగా విద్యార్దులకు దేశ భక్తి గేయాలు వినిపించారు. వారిచే గేయాలను పలికించారు. మొదట ప్రార్ధన చేశారు.ఆనంతరం క్యారమ్స్ ,కబాడీ ఆటలు ఆడించారు. కార్యక్రమంలో గ్రందాలయ ఆదికారి సుదాకర్, విద్యార్దులు తదితరులుపాల్గోన్నరు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**– స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్**

**కడప క్రైం, మే 22, ప్రభాతవార్త:**



జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

## అడ్మిషన్లు, ప్రచారాల పేరుతో ప్రైవేటు అధ్యాపకులపై ఒత్తిడి ఆపాలి

**– డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**

**బద్వేల్ అర్బన్, మే 22, ప్రభాతవార్త:**



ప్రస్తుతం ప్రైవేటు విద్యా సంస్థలు తమ విద్యా సంస్థల లో విద్యార్థులు చేర్చుకోవడానికి ప్రచారం తిరగడానికి,ప్రతి ఒక్కరికీ టార్గెట్లు పేరుతో అడ్మిషన్లు చేర్పించాలని ప్రైవేటు అధ్యాపకులను ఒత్తిడి చేయడాన్ని విరమించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ముడియం చిన్ని తెలిపారు.సోమవారం స్థానిక సుందరయ్య భవనం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో తీవ్ర స్థాయిలో ఎండలు విపరీతంగా మండుతున్నాయి అన్నారు.ఈ సమయంలో బయటకు రావాలంటేనే భయపడుతున్న క్షణంలో ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యాసంస్థలు ప్రచారం కోసం ఊరూరూ,విధి, వీధులు తిప్పుతూ ప్రచారం చేయిస్తున్నారని అన్నారు.రాకుంటే తర్వాత విద్యా సంవత్సరం తిరిగి తీసుకోమని బెదిరిస్తున్నారు అన్నారు.బలవంతంగా ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.దీనిని డివైఎఫ్ఐ యువజన సంఘంలగా ఖండిస్తున్నామని అన్నారు.ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ,ప్రచార ఆర్భాటాలు యాజమాన్యాలు నిర్వహిస్తున్న జిల్లా లో విద్యా శాఖా అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారు అన్నారు.వారికి పిఎఫ్,ఈఎస్సై సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వారికి కనీస వేతన సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు. వీటి అమలు కోసం భవిష్యత్ లో ఉద్యమ కార్యాచరణ కూడా రూపొందిస్తామన్నారు.ప్రైవేటు ఉపాధ్యాయుల పై ఒత్తిడి ఆపాలని బలవంతపు ప్రచారాలకు ఆపాలని అన్నారు.అలా నిర్వహిస్తున్న యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు జీవి రమణారెడ్డి, ఎస్ కే ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.